## వార్తాప్రభ - పంచాంగం

**ఆదివారము 30-6-2024**

1946 క్రోధి

శ్రీ క్రోధి నామ సంవత్సరం

ఉత్తరాయణం

జ్యేష్ఠ మాసం

కృష్ణ పక్షము, గ్రీష్మ ఋతువు

**ఆదివారము, జూన్ 30, 2024**

రాహుకాలం - 17:16 నుండి 18:55 వరకు

యమగండం - 12:20 నుండి 13:59 వరకు

అమృత ఘడియలు - 23:34 నుండి 01:06, జూలై 01 వరకు

దుర్ముహూర్తం - 16:53 నుండి 17:45 వరకు

తిథి - నవమి 12:19 వరకు

నక్షత్రం - రేవతి 07:33 వరకు




వార్తాప్రభ తెలుగు దినపత్రిక

రోజుకు రూ.300/- మాత్రమే

మినిమం 1X6 నెలకు : రూ.1999/-


జూలై 1 నుంచి శుభారంభం

క్లాసిఫైడ్స్

మరిన్ని వివరాలకు : 9347993188

- అమ్మకం
- అద్దెకు
- కంప్యూటర్
- ఫర్నీచర్స్
- స్థలం
- ఆటోమొబైల్స్
- కావలెను
- సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు, వ్యాపారులు ఈరోజు కొన్ని కొత్త హక్కులను పొందొచ్చు. ఇది మీ శత్రువులను బలపరుస్తుంది. అయితే మీరు వారి చింతలను పక్కనపెట్టి ముందుకు సాగాలి. మీ పనిపై దృష్టి పెట్టాలి. ఈరోజు విద్యార్థులకు సృజనాత్మక పనుల పట్ల ఆసక్తి పెరుగుతుంది.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు సాయంత్రం వరకు నిత్యావసర వస్తువులను కొనుగోలులో వెచ్చిస్తారు. దీనివల్ల మీకు ఎక్కువ డబ్బు ఖర్చవుతుంది. ఈరోజు కుటుంబంలో పెద్దల మధ్య వాగ్వాదాలు వచ్చే అవకాశాలున్నాయి.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ప్రత్యర్థులు, బయటి వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే వారు మీకు హాని కలిగించే అన్ని మార్గాలను ప్రయత్నిస్తారు. కాబట్టి మీ పని ప్రాంతంలో కూడా ఎక్కువ నిఘా ఉంచాలి. ఈరోజు సామాజిక సేవ కోసం చేస్తున్న కృషి ప్రశంసించబడుతుంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు సామాజిక, రాజకీయ రంగాలలో మంచి విజయాన్ని పొందే అవకాశాలు బలంగా ఉన్నాయి. ఈ సాయంత్రం మీ కుటుంబంతో ఎక్కువ సమయం ఆనందంగా గడుపుతారు.

**సింహ రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారిలో ఉద్యోగులు కార్యాలయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మీ పనులన్నీ సకాలంలో పూర్తి చేసే అవకాశం ఉంది. దీంతో మీ మనసులో సంతోషకరంగా ఉంటుంది. కొన్నిసార్లు ఇతరుల మాటలు వినడంలో మీకు ఇబ్బంది ఉండదని గుర్తుంచుకోండి.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. ఉద్యోగులు కార్యాలయంలో ఉన్నతాధికారుల నుంచి పూర్తి మద్దతు పొందుతారు. అయితే ఎవరితో అయినా మాట్లాడేటప్పుడు మీరు మర్యాదగా మాట్లాడాల్సి ఉంటుంది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు గొప్ప వ్యక్తులతో కలిసిపోయే రోజు. మీ పని ప్రాంతంలో కొన్ని ఒడిదుడుకులు పెరిగే అవకాశం ఉంది. మరోవైపు మీరు చాలా ప్రయోజనాలు పొందుతారు. పెండింగ్‌లో ఉన్న ఇంటి పనులను పూర్తి చేయడానికి ఈరోజు అనుకూలంగా ఉంటుంది.

**వృశ్చిక రాశి ఫలితాలు** ఈ రాశి వారిలో వ్యాపారులు వ్యాపారానికి సంబంధించి నిపుణుల సలహా తీసుకోవాల్సి రావొచ్చు. అయితే మీరు విశ్వసించే వ్యక్తి నుండి సలహా తీసుకుంటే మంచిది. ఈరోజు స్నేహితులతో ఎక్కువ సమయం గడిపే అవకాశం ఉంది.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** రాశి వారు ఈరోజు కొన్ని బాధ్యతల నుంచి విముక్తి పొందొచ్చు. మరోవైపు, ఉద్యోగులు కార్యాలయంలో ఇచ్చిన సలహాలు స్వాగతించబడతాయి. వాటి నుంచి మీకు ఉపశమనం లభిస్తుంది. మీరు ఈరోజు షాపింగ్ కోసం కొంత సమయం కేటాయించొచ్చు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. మీ ఇంట్లో అవివాహితులకు మంచి సంబంధం వచ్చే అవకాశం ఉంది. మీ పాత స్నేహితులు అకస్మాత్తుగా మిమ్మల్ని కలవొచ్చు. మీరు భవిష్యత్తులో డబ్బును తిరిగి పొందే అవకాశాలు తక్కువగా ఉన్నాయి.

**కుంభ రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు క్రియాశీలక రాజకీయాల్లో పాల్గొనే అవకాశం ఉంది. ఈరోజు మీకు మతపరమైన కార్యక్రమాలపై ఆసక్తి పెరుగుతుంది. మరోవైపు మీ ఖర్చులు కూడా పెరిగే అవకాశం ఉంది. విద్యార్థులు తమ సీనియర్ల నుండి నేర్చుకునే అవకాశం లభిస్తుంది.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పోగొట్టుకున్న డబ్బులో కొంత భాగాన్ని తిరిగి పొందొచ్చు. ఇది కాకుండా, ఈరోజు మీ సలహా కారణంగా, ఏదైనా క్లిష్ట సమస్యను పరిష్కరించడంలో మీరు విజయం సాధిస్తారు. మీరు కుటుంబం పట్ల మీ బాధ్యతలను నెరవేర్చగలరు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

- కాకినాడలో జులై 8 9 10 తేదీలలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు




**ఎమ్మిగనూరు,జూన్ 29 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ విజేంద్ర మాట్లాడుతూ కాకినాడలో జులై 8 9 10 తేదీలలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. విద్యార్థులకు చదువుతోపాటు రాజకీయాల పైన మరియు ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థి దశలోనే నేర్చుకోవాలని తెలిపారు. కేవలం చదివే కాకుండా ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా ఈ సమాజంలో విద్యావ్యవస్థలో జరుగుతున్నటువంటి అవినీతిని వెలికితీయడానికి, అవినీతి అక్రమాల పైన పోరాటాలు చేయడానికి ఈ శిక్షణా తరగతులలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రంలో విద్యారంగంలో వస్తున్న మార్పులపై సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులపై విద్యార్థులలో చైతన్యం నింపడానికి విద్యార్థుల శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల దృష్టిని ఆలోచించి తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలను ప్రస్తుతం అధికారంలోకి రావడంతో విద్యార్థుల హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. డిగ్రీ ప్రవేశాలను ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి ఆఫ్లైన్ విధానంలో కొనసాగించాలని పేర్కొన్నారు. పీజీ విద్యార్థులకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షను రద్దు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని పిలుపునిచ్చారు. పెండింగ్లో ఉన్న విద్యా దీవెన వసతి దీవెన మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలువిడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.. కాకినాడలో జరుగుతున్న శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థులు లోకానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సమీర్, అబ్దుల్ ఖాదర్, రయాన్, నరసింహులు, రవి, శివ,సురేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 4న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**జి.కొండూరు,జూన్ 29 (వార్తాప్రభ) :** జి కొండూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని వచ్చే నెల అనగా 2024 జూన్ 4వ తేదీ గురువారం నిర్వహించినట్లు ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు శనివారం ప్రకటనలో తెలిపారు.ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ అధ్యక్షతన ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశం ప్రారంభమవుతుందని తెలియజేశారు. సదరు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావలసిందిగా శ్రీనివాసరావు కోరారు.

## సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన అచార్య యార్లగడ్డ

- ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పేరు పునరుద్ధరణపై అభినందన
- ఎన్టీఆర్ కు భారత రత్న తీసువస్తామన్న సిఎం ప్రకటన అత్యుత్తమం



**విజయవాడ,జూన్ 29 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పేరును పునరుద్ధరించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, పద్మ భూషణ్ అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. అధికారం లోకి వచ్చిన మరుక్షణమే ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకోవటం అభినందనీయమన్నారు. ఈ మేరకు శనివారం విజయవాడలో ఒక ప్రకటన విడుదల చేసారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పేరును వైఎస్ఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌గా మార్చడంపై కలత చెంది, నిరసన వ్యక్తం చేస్తూ అధికార భాషా సంఘం చైర్మన్ పదవితో పాటు హిందీ అకాడమీ, తెలుగు అకాడమీ ఛైర్మన్ పదవులకు లక్ష్మీప్రసాద్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు ఎన్టీఆర్‌కు భారతరత్న తీసుకువస్తామన్న సీఎం ప్రకటనను యార్లగడ్డ స్వాగతించారు. ఆరోగ్య విశ్వవిద్యాలయంకు పేరును పునరుద్ధరించటంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై సత్యకుమార్ సైతం వేగంగా స్పందించారని సంతోషం వ్యక్తం చేసారు. ప్రపంచ వ్యాప్తంగా హిందీ భాష ప్రాముఖ్యతను చాటిచెప్పడంతోపాటు ఐక్యరాజ్యసమితిలో అధికార భాషల్లో ఒకటిగా మార్చడమే విశ్వ హిందీ పరిషత్ లక్ష్యం అని అచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఈ సందర్భంగా అన్నారు. హిందీ భాషకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు పరిషత్ కృషి చేస్తుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో హిందీని ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ తనవంతు సహకారం అందిస్తున్నారని చెప్పారు. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు హిందీ నేర్చుకోవాలని వైఎల్పి విజ్ఞప్తి చేసారు. భవిష్యత్తులో హిందీలో కూడా చట్టాలు వస్తాయన్నారు. రాజకీయాల గురించి మాట్లాడుతూ, రాజకీయాల్లో హత్యలు ఉండవు, ఆత్మహత్యలే ఉంటాయన్న ఆర్యోక్తి, వైఎస్సార్‌సీపీ విషయంలో నిజం అయ్యిందన్నారు. స్వయంకృత ఆపరాధమే ఈ పరిస్థితికి కారణమన్నారు.

## సామాజిక పెన్షన్ల పంపిణీ కు సర్వం సిద్ధం

- ఎంపీడీవో విజయ కుమారి



**విస్సన్నపేట,జూన్ 29 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కొరకు సర్వం సిద్ధం చేశామని ఎంపీడీ ఓ విజయ కుమారి తెలిపారు. 83 49 మంది లబ్ధిదారులకు 5 64 41 500 రూపాయలను పంపిణీ చేసేందుకు మండలంలో 15 సచివాలయాలు పరిధిలో జులై 1వ తేదీన ఉదయమే అందిస్తామని చెప్పారు. ప్రతి వికలాంగ వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ చేనేత గీత డప్పు కళాకారులు హెచ్ఐవి బాధితులు దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బంది పడే పింఛన్ లు పొందే లబ్ధిదారులు ఇంటి వద్దనే తప్పనిసరిగా ఉండవలసింది అని చెప్పారు. నవ్యాంధ్ర మూడవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతకంతో అందించే లేఖ పత్రాన్ని అందుకుని పెరిగిన పింఛన్ తీసుకునే సమయం లోనే పింఛన్ ముట్టినట్టుగా వేలిముద్ర కానీ సంతకం కానీ విధిగా చేయవలసి ఉంటుందని ఆమె తెలియజేశారు.

## బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేజీబీవీ 10 తరగతి విద్యార్థులకు పుస్తకాలు పంపిణి



**ఎమ్మిగనూరు,జూన్ 29 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు పట్టణం లో కేజీబీవీ 10 తరగతి విద్యార్థులకు బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుట్టా ప్రతుల్ చేతుల మీదుగా 40 మంది విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుట్టా ప్రతుల్ మాట్లాడుతూ బుట్టా ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు ఇప్పటికే చాలా చేశాం. ఎమ్మిగనూరులో కూడ సేవ కార్యక్రమాలు చేయడానికి ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుట్టా ఫౌండేషన్ మేనేజర్ చరిత , కేజీబీవీ ప్రిన్సిపల్ కవిత ఉపాధ్యాయురాల్లు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సమస్యకు శాశ్వత పరిష్కారం - ఈవో హరికృష్ణ

**విస్సన్నపేట,జూన్ 29 (వార్తాప్రభ) :** స్థానిక మండలం కేంద్రం లోని ఎన్టీఆర్ కాలనీలో పాఠశాల వద్ద ఉన్న డ్రైనేజీ వ్యవస్థను శాశ్వత పరిష్కార దిశలో మెరుగుపరిచామని ఈవో హరికృష్ణ మీడియాకు తెలిపారు. అంటు రోగాలు ప్రబలకుండా బ్లీచింగ్ కొట్టించడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా 1వ తేదీన ఉదయం ప్రతి ఒక్కరూ ఇంటి వద్దనే ఉండాలని ఎంపీడీవో ఆదేశాలతో టాంటాం వేయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఝాన్సీరాణి పాల్గొన్నారు.





విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ను మైలవరం నియోజకవర్గంలోని జి.కొండూరు,మైలవరం మండలాల్లో వెలుగు పథకం కింద పనిచేస్తున్న బుక్ కీపర్లు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కి పూలమొక్క అందించి శాలువ కప్పి సన్మానించారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో ఏపీ వెలుగు వి.ఒ.ఎ ల అసోసియేషన్ ప్రతినిధులు,సభ్యులు ఉన్నారు.

–జి.కొండూరు,జూన్ 29 (వార్తాప్రభ) :

## విత్తనాలు అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం-ఐ.కె.శ్రీనివాస్





**మైలవరం,జూన్ 29 (వార్తాప్రభ) :** ప్రత్తి,వరి విత్తనాలను రైతుల కు అధిక ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని నందిగామ సహాయ వ్యవసాయ సంచాలకులు (రెగ్యులర్) ఐ.కె.శ్రీనివాస్ డీలర్ల ను హెచ్చరించారు. మైలవరం మండలంలోని విత్తన దుకాణాలను స్థానిక మండల వ్యవసాయ అధికారి సంధ్యారాణి తో కలిసి ఈ నెల 27న తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ శ్రీనివాస్ విత్తన ధ్రువీకరణ పత్రాలు,రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన డీలర్లకు పలు సూచనలు చేశారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని,అలాగే షాపులవద్ద ధరల పట్టిక ఏర్పాటు చేయాలన్నారు. విత్తన స్టాకు,విక్రయాల కు సంబంధించి ఎప్పటికప్పుడు బోర్డు లో నమోదు చెయ్యాలని ఆదేశించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు పంటకాలం పూర్తయ్యే వరకు బిల్లులు భద్రపరుచుకోవాలని సూచించారు.

## జూలై 1న ఉప ముఖ్యమంత్రి పవన్ పిఠాపురం పర్యటన మూడు రోజులు పాటు బస



**కాకినాడ,జూన్ 29 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ జూలై 1నుండి మూడు రోజుల పాటు జిల్లాలో జరుపనున్న పర్యటనలకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటనకు చేపట్టవలసిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి జూలై 1 నుండి 3వ తేదీ వరకూ పిఠాపురం నియోజక వర్గంలోను, కాకినాడలోను పర్యటిస్తారని తెలిపారు. ఆయన జూలై 1వ తేదీన గొల్లప్రోలు చేరుకుని, ఉదయం 10 గంటల నుండి 12-30 గంటల వరకూ విల్లాస్ సత్యకృష్ణ కన్వెన్స్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పింఛన్లను లబ్దిదారులకు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన ప్రణాళిక, ఏర్పాట్లను చేపట్టాలని డిఆర్డిఏ పిడికి సూచించారు. జూలై 2వ తేదీ ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకూ ఉపముఖ్యమంత్రి డ్వామా, పంచాయితీరాజ్, ఇరిగేషన్, ఫారెస్ట్, ఆర్‌అండ్బి, ఆర్డబ్ల్యూఎస్, జడ్పి, పర్యావరణ శాఖల అధికారులతో శాఖల వారీగా అమలౌతున్న కార్యక్రమాలు, చేపట్టవలసిన పనులపై సమీక్షిస్తారన్నారు. ఈ సమీక్షకు ఆయా శాఖల సమగ్ర సమగ్ర సమాచారంతో సంబంధిత అధికారులు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. జూలై 3వ తేదీ ఉదయం 10-45 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ ఉప్పాడ తీరంలో సముద్ర కోతకు గురైన ప్రాంతాలను సందర్శించి, తీర రక్షణకు చేపట్టవలసిన చర్యలపై అధికారులు, నిపుణులతో చర్చిస్తారన్నారు. ఉప్పాడ తీరం పూర్వం ఏ విధంగా ఉండేది, ప్రస్తుతం ఎలా ఉన్నది ఉప ముఖ్యమంత్రికి వివరించేందుకు ఛాయాచిత్రాలు, మ్యాప్లను సందర్శన ప్రదేశంలో ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్బి, రెవెన్యూ అధికారులకు సూచించారు. 3వ తేదీ సాయంత్రం 4 గంటలకు పిఠాపురంలో నియోజక వర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన వారాహి సభలో పాల్గొంటారని, సభా ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు త్రాగునీరు, అంబులెన్సులు తదితర ఏర్పాట్లను చేపట్టాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఈ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ డాక్టర్ డి తిప్పేనాయక్, డిఆర్డిఏ పిడి కె శ్రీ రమణి , డిజిపిఓ కె భారతి సౌజన్య, డ్వామా పిడి ఎ వెంకట లక్ష్మి, జడ్పి సిఈఓ శ్రీరామచంద్రమూర్తి, డిఎంహెచ్ఓ డాక్టర్ జె నరశింహనాయక్, డిఐపిఆర్ డిడి డి నాగార్జున, కాకినాడ ఆర్డిఓ ఇట్ల కిషోర్, పెద్దాపురం ఆర్డిఓ జె సీతారామారావు,డిఎల్డిఓ కాకినాడ పి నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన పల్లా శ్రీనివాస్ రావు యాదవ్ ను అభినందిస్తున్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బట్టా రమేష్ యాదవ్, విజయవాడ నగర మాజీ కార్పొరేటర్ కాకు మల్లికార్జున్ యాదవ్

–విజయవాడ,జూన్ 29 (వార్తాప్రభ) :

# డివిజనే ఇల్లు... ప్రజలే కుటుంబం!!

■ తాగునీటి సమస్యకు ట్యాంకరుతో పరిష్కారం ■ డివిజన్ ప్రజల శ్రేయస్సు, ఆరోగ్యం ముఖ్యం ■ కొమ్ము వేణు, 45వ డివిజన్ కార్పొరేటర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)**డివిజనే ఇల్లు... ప్రజలే కుటుంబంగా భావిస్తూ తనను నమ్మి గెలిపించిన డివిజన్ ప్రజలకు నిత్యం 24/7 అందుబాటులో ఉంటూ డివిజన్ ప్రజల సమస్యలు తీరుస్తూ ఆత్మ సంతృప్తిని పొందుతున్నాను అని అన్నారు 45వ డివిజన్ కార్పొరేటర్ కొమ్ము వేణు. తాగునీటి సమస్యకు ట్యాంకరుతో తాత్కాలిక పరిష్కారం చూపించారు కొమ్ము వేణు. ఈ మేరకు వేసవి కాలంలో రోజురోజుకు పెరుగుతున్న తాగునీటి సమస్య దృష్ట్యా మున్సిపల్ ట్యాంకర్ ద్వారా డివిజన్ ప్రజలకు సరిపడా తాగునీరు అందజేసి ఉపశమనాన్ని అందజేశారు కార్పొరేటర్. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొమ్ము మాట్లాడుతూ.... డివిజన్ ప్రజల శ్రేయస్సు, సమస్యల పరిష్కారం తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు. మంచినీరు సమస్య ఉన్నందున పొదుపుగా నీటిని వాడుకోవాలి అని ప్రజలకు సూచించారు.

## నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న గడ్డం శ్రీనివాస్ యాదవ్



**హైదరాబాద్, జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉన్నత చదువులు చదవాలని కోరిక ఉంది ఆర్థిక స్తోమత లేని నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్, డిగ్రీ , పిజి కోర్సులలో విద్యాభ్యాసానికి అయ్యే ఖర్చులో భరించి వారికి విద్యను అందిస్తున్న బిఆర్ఎస్ హైదరాబాద్ ఎంపీ కంటెస్టెడ్ అభ్యర్థి, మాజీ లైబ్రరీ చైర్మన్ , గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గడ్డం శ్రీనివాస్ యాదవ్.

## పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలి- శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మి





**కూకట్ పల్లి, జూన్ 29 (వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గం సర్దార్ పటేల్ నగర్ లోని శ్రీ చైతన్య బాలికల రెసిడెన్షియల్ స్కూల్ నందు జరిగిన "స్మార్టు లివింగ్ పోగ్రామ్" లో భాగంగా "గ్రీన్ ఇండియా మిషన్" ర్యాలీని నిర్వహించారు శ్రీ చైతన్య స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తమ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎ.జి.యం శివరామకృష్ణ,డీన్ శ్రీనివాస్, ఆర్.ఐ పద్మజ, సమన్వయ కర్తలు మురళి కృష్ణ, వెంకటశివ,ఇతర ఉపాధ్యాయులు పాల్గొని మొక్కలు నాటారు.


**మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా కోర్టు మరియు మోటారు యాక్సిడెంట్ క్లైమ్స్ ట్రిబ్యునల్, విజయవాడ**

M.V.O.P. No. 355/2021

Between :-

ముప్పాళ్ళ ఏసోబు ... వాది

మరియు

1. జి. వీరాచారి, S/o. రంగయ్య, హిందూ, వయస్సు : 40 సం.లు, లారీ డ్రైవర్, లారీ నెం. AP16TE 1852, జగ్గయ్యపేట, క్రిష్ణా జిల్లా.
2. తుమ్మేపల్లి ఉషారాణి, W/o. వెంకటేశ్వరరావు, D.No. 29-17, మయూరి సినిమా హాల్ వెనుక, నందిగామ, క్రిష్ణా జిల్లా.
3. M/s.ది న్యూ ఇండియా ఎష్యూరేన్స్ కం. లి., Sr. డివిజినల్ మేనేజర్, విజయవాడ.

.... ప్రతివాదులు

పై కేసు 03/07/2024 తేదిన వాయిదా అయి ఉన్నది. గతంలో అనేక మార్లు పైన తెలిపిన 1వ ప్రతివాది హాజరు కానందు వలన ప్రత్యామ్నాయ పద్ధతులలో ఈ పేపరు ద్వారా ప్రకటన ఇవ్వమని శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చినారు. పైన తెలిపిన 1వ ప్రతివాది 03/07/2024 తేదిన ఉదయం గం. 10-30 ని.లకు కోర్టు ముందు హాజరు కాని ఎడల వారికి ఎటువంటి వాదన లేదని భావించి శ్రీ కోర్టు వారు వారిని ఎక్స్‌పార్టీగా ప్రకటించెదరు. కావున తెలియపరచటమైనది.

(పై కోర్టు వారి ఉత్తర్వులకు లోబడి ఈ ప్రకటన జారీ చేయటమైనది)

**శ్రీ A.S.S. రాంప్రసాద్**

**శ్రీ K. కనకయ్య**

న్యాయవాదులు

**అడ్రస్సు** : FF-108, శ్రీ లక్ష్మీ కాంతమ్మ ఎస్టేట్స్ , గుణదల రైల్వే గేటు దగ్గర, గుణదల, విజయవాడ – 04.

29-06-2024.


## పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి




**కామారెడ్డి, జూన్ 29 (వార్తాప్రభ):** జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను రానున్న 10 రోజులలో పరిష్కరించాలని చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారం పై వీసీ ద్వారా రివ్యూ నిర్వహించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారిగా అడిగి తెలుసుకున్నారు.

# అత్యవసర వైద్య చికిత్స అవసరమైన అభాగ్యులకు అండగా సి.ఎం.సహాయ నిధి

■ శాసనసభ్యులు అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,జూన్ 29 (వార్తాప్రభ):**హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు కి చెందిన వెంకట నరేష్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సీఎంఆర్ఎఫ్-ఎల్.ఓ.సి) ద్వారా మంజూరైన 55,000/- యాభై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్- ఎల్ఓసి మంజూరి పత్రాని బాధిత కుటుంబానికి అందచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయినవి అని,అదేవిధంగా ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. ఎమ్మెల్యే గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,బ్రిక్ శ్రీనివాస్, హరికృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తన దృష్టికి వచ్చిన సమస్యలను ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తా

■ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



**శేరిలింగంపల్లి,జూన్ 29 (వార్తాప్రభ)**:చందానగర్ డివిజన్ పరిధిలోని సురక్ష ఎంక్లేవ్ లో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను సంబంధిత అధికారులతో కలిసి చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పరిశీలించారు.ప్రజలకు, కాలని వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను సూచించారు.ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ చందానగర్ డివిజన్ ప్రతి కాలనీలో సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని స్థానిక ఎమ్మెల్యే అరికేపుడి గాంధీ తో కలిసి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు..

# నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన డిప్యూటీ మేయర్, స్థానిక కార్పొరేటర్



**నిజాంపేట్ జూన్ 29 (వార్తాప్రభ)** : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ రెడ్డీస్ ఎవెన్యూ 2సి లో 16లక్షల వ్యయంతో నూతనంగా సీసీ రోడ్డు పనులను శనివారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను నాణ్యతతో,త్వరగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అనంతరం రెడ్డీస్ ఎవెన్యూ1ఎ, 1బి, 1సి లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరారు డిప్యూటీ మేయర్ సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ అరుణ్,రెడ్డీస్ ఎవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గురునాథ్, జనరల్ సెక్రెటరీ చుక్క సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ధనంజయ్, ట్రెజరర్ మురళి, జగన్ మోహన్, కాలనీ సభ్యులు,స్థానికులు,కాంట్రాక్టర్ అలీమ్, సంజయ్,తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి-బండి రమేష్




**కూకట్ పల్లి, జూన్ 29(వార్తాప్రభ):**కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడుతోందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ మాట్లాడుతూ నీట్ పరీక్ష నిర్వహించడం కేంద్రానికి చేతకాకపోతే ఆ పనిని రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహిస్తాయని ఆయన పేర్కొన్నారు. పెద్ద వ్యవస్థ ఉన్నా నీట్ ప్రవేశ పరీక్షలు సరిగా నిర్వహించలే కపోవటం కేంద్ర ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనం అన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడంపై దేశవ్యాప్తంగా ఆందోళన లు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వాటిని రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని తెలంగాణ యూత్ కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం యూత్ కాంగ్రెస్ నాయకుడు సునీల్ కుమార్ యాదవ్, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో వందల మంది విద్యార్థులతో కూకట్ పల్లిలో ర్యాలీ, ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రమేష్ మాట్లాడుతూ రాత్రి పగలు కష్టపడి చదివిన విద్యార్థులకు రాసిన పరీక్షను మళ్లీ రాయడం అంటే పెద్ద తలనొప్పి వ్యవహారమని అన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ అవడంపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలోని పరీక్షలు నిర్వహించడం చేతకాకపోతే ఆ బాధ్యతను రాష్ట్రాలకు ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కృష్ణ రాజ్ పుత్, సచిన్ ,రాహుల్ సింగ్, సుశీల్, యశ్వంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత డి శ్రీనివాస్ కు ఘన నివాళు లర్పించిన కాంగ్రెస్ నేత గాలి బాలాజీ




**కూకట్ పల్లి, జూన్ 29 (వార్తాప్రభ):**డి. శ్రీనివాస్ ఆకస్మిక మరణం పట్ల సంతాపం తెలుపుతూ 114డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో డి.యస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. రెండు పర్యాయలు ప్రదేశ్ కాంగ్రెస్స్ అధ్యక్షులు గా పంచాయితీరాజ్ మంత్రిగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సేవాలాందించారాని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రత్యేక పాత్ర పోషించిరాని వక్తలు కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని,వారి ఆత్మకు శాంతి లభించాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో టీ.పి.సి.సి కార్యదర్శి, కొ.ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ, పొడుగు అప్పారావు, ఫణింద్ర, రంగస్వామి, పి.అర్. నాయుడు, రామారావు, గోపాలచౌదరి సాయి, పొన్నం రజిత, రేష్మ, దివ్య, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ తర్వాత హ్యాపీ లైఫ్ కొనసాగించండి!!

■ ప్రతి ఉద్యోగి జీవితంలో భాగమే రిటైర్మెంట్ ■ ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్న అండగా నిలుస్తాం ■ రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం, జ్ఞాపికలు అందజేత ■ ఎం.శ్రీనివాస్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్



**పెద్దపల్లి/ రామగుండం: జూన్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)**రిటైర్మెంట్ తర్వాత హ్యాపీ లైఫ్ కొనసాగించండి అని సూచనలు చేశారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు శనివారం సీపీ కార్యాలయంలో.... పోలీస్ శాఖలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజమౌళి, సబ్ ఇన్ స్పెక్టర్ సిరాజ్ అహ్మద్, ఎస్సై కళాధర్ రెడ్డి, ఏఎస్ఐ కే లచ్చన్న, ఏఎస్సై డి స్వామి, హెడ్ కానిస్టేబుల్ టీ కృష్ణమాచారి, జూనియర్ అసిస్టెంట్ ఎస్ రామచంద్రంలను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు సిపి. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... ప్రతి ఉద్యోగి జీవితంలో భాగమే రిటైర్మెంట్ అని తెలిపారు. ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్న అండగా నిలుస్తాం అని హామీ ఇచ్చారు. అనంతరం పదవీ విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్, ఏఆర్ ఎసిపి, ఏవో, రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు, సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదాత "రాజమ్మ"కు ప్రశంస!!

■ ఆదర్శంగా నిలిచిన కుటుంబ సభ్యులకు అభినందన
■ అవయవ దానంతో ప్రపంచ స్ఫూర్తిగా నిలవండి
■ కందుల సంధ్యారాణి, రామగుండం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** నేత్రదాత "రాజమ్మ"కు ప్రశంసలు తెలుపుతూ ఆదర్శంగా నిలిచిన కుటుంబ సభ్యులకు అభినందన పత్రాన్ని శనివారం మృతురాలు ఇంట్లో నేరుగా అందజేశారు రామగుండం నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ...... దుఃఖంలో సైతం సమాజానికి, అవయవలోపంతో ఉన్నవారికి ఉపయోగపడే విధంగా అవయవదానం చేయడానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ కూడా అవయవ దానంతో ప్రపంచ స్ఫూర్తిగా నిలవండి అని పిలుపునిచ్చారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్



**జగద్గిరిగుట్ట జోన్ 29 (వార్తాప్రభ)** : జగద్గిరి గుట్ట డివిజన్ పరిధిలోని సోమయ్య నగర్ లో దాదాపు 15 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులకు శనివారం స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా యుజిడి, సిసి రోడ్ల తదితర మౌలిక వసతుల కల్పన కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. సోమయ్య నగర్ .మాగ్దుం నగర్ లింక్ రోడ్డు ప్రారంభించారు. కార్యక్రమంలో యువ నాయకులు. కొలుకుల జైహింద్. వెంకటేశ్వర స్వామి టెంపుల్. చైర్మన్. వేణు యాదవ్. సోమయ్య నగర్. కమిటీ అధ్యక్షులు. యాదగిరి. సోమయ్య నగర్. బిఆర్ఎస్ పార్టీ. అధ్యక్షులు. నరసింహారెడ్డి. సీనియర్ నాయకులు నరసింహ ముదిరాజ్. విట్టల్ ముదిరాజ్. సతీష్. మనోజ్. మహేష్ నాగేష్. సత్యం చారి. సత్తిరెడ్డి. సురేష్ గుప్తా. సురేందర్. సోమేష్ మాగ్దుం నగర్ కమిటీ సభ్యులు. లక్ష్మణ్. రాజేష్ .మహమూద్. సతీష్. మైలారం రాజు. ప్రభు. తదితరులు పాల్గొన్నారు.

## డి. శ్రీనివాస్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన దుండ్ర కుమారస్వామి.



**కూకట్ పల్లి, జూన్ 29(వార్తాప్రభ):**బంజారాహిల్స్ లోని డీ. శ్రీనివాస్ నివాసంలో మాజీ మంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షుడు డి. శ్రీనివాస్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహోన్నత నాయకుడు. డి శ్రీనివాస్ అని అన్నారు.ఆయన సామాజిక న్యాయం కోసం, సమానత్వం కోసం, జీవితాంతం పోరాటం చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు.ఎంతోమంది యువ నాయకులకు ఆయన ఆదర్శం స్ఫూర్తి అని తెలిపారు.

# ఎడిటోరియల్

## పవన్.. ఇక పిఠాపురం వంతు!

జనసేనాని పవన్ కళ్యాణ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాకినాడ జిల్లాలోని పిఠాపురం నుంచి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, శాస్త్ర, సాంకేతిక రంగాలు, పర్యావరణం, అడవులు, గ్రామీణ తాగునీటి సరఫరా వంటి కీలక శాఖలకు మంత్రిగా, డిప్యూటీ సీఎంగా ఆయన బాధ్యతలు చేపట్టారు.ప్రస్తుతం తన శాఖలపై పవన్ కళ్యాణ్ వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టాక తొలి రోజే ఏకంగా పది గంటల పాటు సమీక్ష నిర్వహించారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ పై జరిగిన ఈ సమీక్ష సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో జరిగిన నిధుల మళ్లింపుపై అధికారులను ప్రశ్నించారు.నిత్యం తన శాఖలపై విజయవాడ క్యాంపు ఆఫీసులో, మంగళగిరిలోని తన నివాసంలో పవన్ కళ్యాణ్ ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. మరోవైపు ఆయన 11 రోజులపాటు వారాహి దీక్ష చేపట్టారు. ఇందులో భాగంగా తాజాగా కరీంనగర్ జిల్లాలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.కాగా ఎన్నికల్లో గెలుపొందాక ముఖ్యమంత్రి చంద్రబాబు తన నియోజకవర్గమైన కుప్పంలో రెండు రోజులపాటు పర్యటించారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం పవన్ కూడా తన నియోజకవర్గం పిఠాపురంలో పర్యటించనున్నారు. ఆయన ఎన్నికల్లో గెలుపొందాక ఇప్పటివరకు పిఠాపురంలో పర్యటించలేదు.ఈ నేపథ్యంలో జూలై 1 నుంచి 3 వరకు పిఠాపురంలో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా భారీ బహిరంగ సభను నిర్వహించి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తారని తెలుస్తోంది. రోడ్ షో కూడా ఉంటుందని సమాచారం.తన మూడు రోజుల పర్యటనలో భాగంగా పవన్ తొలి రోజు జూలై 1న గొల్లప్రోలు గ్రామంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయనున్నారు. జూలై 1 నుంచి పింఛన్లను ప్రభుత్వం పెంచిన సంగతి తెలిసిందే. ఇప్పటివరకు రూ.3000 ఇస్తుండగా ఈ మొత్తాన్ని ఏకంగా రూ.4 వేలు చేశారు. దివ్యాంగులకు ఇప్పటివరకు రూ.3 వేలు ఉండగా దీన్ని రూ.6 వేలు చేశారు. ఈ నేపథ్యంలో పింఛన్ల పంపిణీ అనంతరం జనసేన నేతలతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు.ఇక రెండో రోజు జులై 2న కాకినాడ కలెక్టరేట్ లో పంచాయతీ, ఇరిగేషన్, అటవీశాఖ అధికారులతో పవన్ సమావేశమవుతారని తెలుస్తోంది. అదే రోజు సాయంత్రం ఆయన తన పార్టీ ఎంపీలు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, వల్లభనేని బాలశౌరిలతో సమావేశం కానున్నారు.మూడు రోజుల పర్యటనలో చివరి రోజు అయిన జులై 3న పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని ఉప్పాడ, కొత్తపల్లి తీర ప్రాంతంలో పర్యటించనున్నారు. అక్కడ సముద్రపు కెరటాలు, అలలు ముందుకురావడంతో పాడైపోయిన రోడ్లను పరిశీలిస్తారు. అలాగే మత్స్యకారుల సమస్యలను కూడా తెలుసుకుంటారు.ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి పిఠాపురం పర్యటనకు వస్తున్న పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం పలకడానికి జనసేన నేతలు, అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

## జులై 4న దివంగత వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు

■ బిజెపి నాయకులు వడ్లాని మాధవరావు



**విజయవాడ పశ్చిమ, జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దివంగత మాజీ శాసనసభ్యులు వంగవీటి మోహనరంగారావు జయంతి వేడుకలను జూలై 4వ తేదీన వన్ టౌన్ లోని శంకర్ కేఫ్ సెంటర్లో ఉన్న విఎం రంగా విగ్రహం వద్ద నిర్వహించనున్నట్లు బిజెపి నాయకులు, కాపునాడు రాష్ట్ర నాయకులు వడ్లాని మాధవరావు చెప్పారు. శనివారం తన కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. పేద ప్రజల గుండెచప్పుడుగా స్వర్గీయ వంగవీటి మోహన రంగా నిలిచిపోయారని అన్నారు. స్వర్గీయ రంగా తన జీవితాంతం వరకు పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. కాగా వంగవీటి మోహన రంగా జయంతి కార్యక్రమంలో బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, బిజెపి నాయకులు సంజయ్ జైన్ తదితరులు పాల్గొంటారని మాధవరావు తెలిపారు.

## " తెలంగాణ రాష్ట్రానికి వెంటనే విద్యాశాఖ మంత్రిగా ఎమ్మెల్యే కసిరెడ్డిని నియమించండి "

**– తెలంగాణ లెక్చరర్స్ యూనియన్,రాష్ట్ర అధ్యక్షుడు వి.బి.రుషి.**



**హైదరాబాద్/ఎల్బీనగర్,జూన్29, (వార్తప్రభ):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే విద్యాశాఖ మంత్రిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని నియమించాలని తెలంగాణ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వి.బి.రుషిడిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని,సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే విద్యాశాఖ మంత్రిగా విద్యావ్యవస్థలో అపార అనుభవం ఉన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని నియమిస్తే ,విద్యా వ్యవస్థ చాలా పటిష్టంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే కసిరెడ్డి పేద ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, కచ్చితత్వం ఉన్న విద్యావంతుడని ఆయనను 100% విద్యాశాఖ మంత్రిగా నియమించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

## విద్యా రంగ సమస్యల పరిష్కరించండి.-ఏబీవీపీ

**పుట్టపర్తి జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏబీవీపీ ఆధ్వర్యంలో జూన్ 29వ తేదీన ఏబీవీపీ ఆఫీసులో సమావేశం నిర్వహించడం జరిగింది. సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులు కనీస అవసరాలు కూడా నేర్చుకోవడం లేదని. ప్రవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలో ఇష్ట రాజ్యాంగ డబ్బులు వసూలు చేస్తున్నాయని, పుస్తకాలు మరియు యూనిఫాం పేర్లతో తల్లిదండ్రుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తున్నటువంటి పాఠశాల పై చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) డిమాండ్ చేసింది

## ఎస్ఐసీ ప్రసాదుకు ఘన సత్కారం



**విజయవాడ: జూన్ 29 : (వార్తా ప్రభ ప్రతినిధి)** ఇటీవల పదోన్నతి పొందిన సమాచార శాఖ ఉద్యోగి వి.వి. ప్రసాద్ ను మహానగర్ పత్రిక ఎడిటర్ ఎం. జగదీష్, భారత్ న్యూస్ ఎడిటర్ వి. దేవేంద్ర(దేవా)లతో కలిసి పలువురు సీనియర్ పాత్రికేయులు ఘనంగా సత్కరించారు. స్టేట్ గెస్ట్ హౌస్ ఆవరణలోని డీఐపీఆర్వో కార్యాలయంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో.. దృశ్య శ్రవణ పర్యవేక్షణాధికారిగా పదోన్నతి పొందిన ప్రసాద్ ను దుశ్శాలువ, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మహానగర్ పత్రిక సంపాదకుడు ఎం. జగదీష్ మాట్లాడుతూ.. సమాచార శాఖ ఉద్యోగిగా అంకితభావంతో సేవలందిస్తున్న వి.వి.ప్రసాద్ ఏవీ సూపర్వైజరుగా పదోన్నతి పొందటం పాత్రికేయులందరికీ సంతోషదాయకమని అన్నారు. ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, మీడియా ప్రతినిధులకు 'ఎస్ఐసీ' ప్రసాదుగా చిరపరిచితుడైన వి.వి. ప్రసాద్.. సమాచార శాఖలో ఆల్ రౌండరుగా ఖ్యాతి గడించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఐపీఆర్వో యు. సురేంద్రనాథ్, డీపీఆర్వో ఎస్.వి. మోహన్ రావు, అడిషనల్ పీఆర్వో కె. రవి, సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎం, వీవీప్యాట్లకు కట్టుదిట్టమైన భద్రత

■ గోదామును తనిఖీ చేసిన సీఈవో ముఖేష్ కుమార్ మీనా, కలెక్టర్ డాక్టర్ జి.సృజన




**విజయవాడ పశ్చిమ జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం), వీవీప్యాట్ గోదాము భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు.శనివారం గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) ముఖేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన.. సమన్వయ శాఖల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ల భద్రతకు చేసిన ఏర్పాట్లను క్షుణ్నంగా తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్నంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మూడు నెలలకోసారి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో శనివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదామును త్రైమాసిక తనిఖీల్లో భాగంగా నిశితంగా పరిశీలించినట్లు వివరించారు. వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తతతో ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈవీఎం, వీవీప్యాట్ల గోదాము తనిఖీ ప్రక్రియలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఆర్వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులతో పాటు యేదుపాటి రామయ్య (తెదేపా)బీ యరడ్ల ఆంజనేయ రెడ్డి, ఎల్.శివరామ ప్రసాద్ (వైఎస్ఆర్‌సీపీ)బీ బి.కిరణ్ (ఐఎన్‌సీ), వై.కృష్ణకిషోర్ (నవతరం పార్టీ) తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు



**విజయవాడ పశ్చిమ జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి శనివారం పదవీ విరమణ చేయనున్న తొమ్మిది మంది పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం నందు నగర పోలీస్ కమిషనర్ పి. హెచ్.డి.రామకృష్ణ సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించినందుకు గాను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. పదవీవిరమణ పొందిన వారి వివరాలు డిప్యూటి కమీషనర్ అఫ్ పోలీస్‌సి.ఎస్.డబ్ల్యూ బి రామకృష్ణ,సబ్ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్‌పోలీస్ కంట్రోల్ రూమ్ సి హెచ్ మహేష్ బాబు, అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ ఎస్ ఎస్ గంగాధరరావు భవానిపురం,అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ో .సి.ఆర్.బి.కే శ్రీనివాసరావు, అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ పోలీస్ కంట్రోల్ రూమ్ ఎమ్ డి సైపుల్లా,అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ పటమట. ఎమ్ రామకృష్ణా రావు,అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్‌పెనుగ్రంచిప్రోలు బి ఎస్ ఎస్ బాబు, అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ఏ.కొండూరు ఐ వెంకటేశ్వరరావు, ఆర్.హెడ్ కానిస్టేబుల్‌సి.ఏ,ఆర్.కే తురుపతయ్య, తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డి.సి.పి. కె.చక్రవర్తి , ఇన్ చార్జ్ అడ్మిన్ డి.సి.పి. కృష్ణ మూర్తి నాయుడు, ఏ.డి.సి.పి.ఎస్.బి. టి.కనకరాజు , ఏ.ఓ. రంగారావు , ఏ.ఆర్.ఏ.సి.పి. డి.ప్రసాద రావు , ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య , అసోసియేషన్ సంఘ సభ్యులు మరియు అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డయేరియా, డెంగ్యూ, మలేరియా నివారణ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టేందుకు నగర కమిషనర్ సమావేశం

■ 24 X 7 అందుబాటులో ఉన్న కంట్రోల్ రూమ్ ■ ప్రజలకు డయేరియా, మలేరియా, డెంగ్యూ బారిన పడకుండా అవగాహన కల్పించే విధంగా డోర్ టు డోర్ క్యాంపెయిన్లు



**విజయవాడ పశ్చిమ జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రజలు డయేరియా బారిన పడకుండా ఉండేందుకు విస్తృతమైన కార్యక్రమాలు చేపట్టాలనే ఉద్దేశంతో అధికారులతో శనివారం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వాతావరణం మార్పుల వల్ల కలిగే డయేరియా, మలేరియా, డెంగ్యూ సమస్యల నుండి నివారణ కొరకు తీసుకోవాల్సిన చర్యలు అధికారులతో చర్చించారు. ముఖ్యంగా ప్రజలు డయేరియా సంబంధిత ఫిర్యాదులను తెలిపేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్ ను ప్రతిరోజు 24 గంటలు, అందుబాటులో ఉంచాలని, అందుకు అనుగుణంగా సిబ్బందిని మూడు షిఫ్ట్ లలో అందుబాటులో ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఫిర్యాదు అందిన వెంటనే, సత్వరముగా పరిష్కారం అందించేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు.డయేరియా సంబంధిత ఫిర్యాదులను నగర ప్రజలు 8181960909 నెంబర్కు వాట్సాప్ ద్వారా తెలియపరచవచ్చని, 08662422515 08662427485 08662424172 08662422400 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని కమిషనర్ తెలిపారు.ప్రతి సర్కిల్లో త్రాగునీరు ఎక్కడ కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు తీసుకుంటూ నీటి నమూనాలు సేకరిస్తూ నిరంతరం పరీక్షలు నిర్వహిస్తూ కేవలం స్వచ్ఛమైన నీరుని ప్రజలకు అందేటట్టు చర్యలు తీసుకోవాలని, సైడ్ డ్రైన్ లలో ఎప్పటికప్పుడు పూడికలను శుభ్రపరుస్తూ త్రాగునీటి పైపులు ఎట్టి పరిస్థితుల్లో కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులకు ఆదేశించారు .దోమ కాటు వల్ల వ్యాపించే మలేరియా, డెంగ్యూ సోకకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు (ఏ ఎల్ ఓ), అవసరమైన ప్రతిచోట. ఎమ్ ఎల్ ఆయిల్ స్ప్రే ను, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని అవసరమైతే మలేరియా వర్కర్లను పెంచి పటిష్టంగా చర్యలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా ప్రజలకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ ద్వారా కాచిన త్రాగు నీటిని తాగాలని, ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను వారానికి ఒకసారి బ్లీచింగ్ లతో పరిశుభ్రపరచాలని, కేవలం వేడిగా ఉన్న ఆహారాన్నే తీసుకోవాలని, తినే పదార్థాలను పరిశుభ్రమైన చేతులతో పట్టుకోవాలని, మరుగుదొడ్లు వినియోగించుకున్న తర్వాత చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలన్న విషయాలపై హెల్త్ సెక్రటరీస్ తో డోర్ టు డోర్ క్యాంపెయిన్ పక్కాగా నిర్వహించాలని కమిషనర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ సమావేశంలో జోనల్ కమిషనర్స్ రమ్య కీర్తన, ప్రభుదాస్, శివరామకృష్ణ, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ పి రత్నావళి, ఎస్ ఈ నరసింహమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ ఏ ఎస్ ఎన్ ప్రసాద్, శ్రీనివాసరావు, సామ్రాజ్యం, వెంకటేశ్వర్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్స్ డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రామకోటేశ్వరరావు, డాక్టర్ బాబు శ్రీనివాస్, బయాలజిస్ట్ సూర్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి, ధర్మపురి శ్రీనివాస్ (డి.ఎస్.)కు ఘన నివాళులర్పించిన నగర కాంగ్రెస్ కమిటీ



**విజయవాడ పశ్చిమ జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మూడు సార్లు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులుగానూ, రాష్ట్ర మంత్రివర్యులుగా, కృష్ణాజిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులుగా పనిచేసిన ధర్మపురి శ్రీనివాస్ (డి.ఎస్.) శనివారం ఉదయం గుండెపోటుతో కాలధర్మం చేసినందున ఆయన జీవిత కాలంలో కాంగ్రెస్ పార్టీకి చేసిన ఎనలేని సేవలకు గుర్తు చేసుకున్నారు. ఆయన చేసిన కృషికి గాను నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వారికి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, ఏఐసీసీ సభ్యులు గురునాథం, పిసిసి సభ్యులు ఎస్కే అన్సారి, ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్ర నాయకులు వేముల శ్రీనివాస్, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు కండెల వరప్రసాద్, ఉమా మహేశ్వరరావు, టి.విజయ్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

## స్వర్ణాభరణ భూషితంగా దర్శనమివ్వనున్న మల్లేశ్వర స్వామి వారు



**విజయవాడ పశ్చిమ జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శనివారం జయభేరి టెంపుల్ వీధి, నార్సింగి సర్వీస్ రోడ్, హైదరాబాద్ కు చెందిన మాగంటి సత్యనారాయణ మూర్తి , మధురావు, మరియు కుటుంబసభ్యులు శ్రీ మల్లేశ్వర స్వామి వారికి అలంకరణ నిమిత్తం కానుకగా సుమారు 40 లక్షల పైగా విలువజేయు రాగి రేకు మీద బంగారు తాపడం వేసిన నాగా భరణం, జఠాఝూటం, నాగ పడగ, పానమట్టం, ధారా పత్రం, మకర తోరణం మరియు ఇతర ఆభరణములను ఆలయ కార్యనిర్వాహనాధికారి కె.ఎస్ రామరావుని కలిసి దేవస్థానమునకు అందజేశారు. ఆలయ అధికారులు దాత కుటుంబమునకు శ్రీ అమ్మవారి దర్శనము కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో దాత కుటుంబమునకు శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.ఈ ఆభరణములకు ఆలయ ఈవో సమక్షంలో శాస్త్రోక్తముగా ఆలయ వైదిక సిబ్బందిచే శుద్ధి కార్యక్రమములు నిర్వహించి స్వామి వారికి అలంకరణ చేశారు.

## యన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస కమీషనరేట్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్ 1861 ప్రకారం నిషేధాజ్ఞలు అమలు

**విజయవాడ పశ్చిమ జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**యన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రజా జీవనానికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా సజావుగా శాంతిభద్రతలు పరిరక్షించడానికి పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ పి. హెచ్.డి.రామకృష్ణ పోలీస్ కమీషనరేట్ పరిధిలో జులై 1 నుండి సెప్టెంబర్ 30 వరకూ సెక్షన్ 30 పోలీస్ యాక్ట్1861 ప్రకారం 92 రోజులు పాటు నిషేధాజ్ఞలు అమలు లో ఉంటాయని సి పి శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారునిషేధాజ్ఞలు అమలు ఉన్న సమయంలో పోలీస్ కమీషనరేట్ పరిధి లో ఎటువంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు, నిరసన మరియు ధర్నా కార్యక్రమాలును పోలీస్ వారి ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించరాదు. నిషేధాజ్ఞలు అతిక్రమించి నిర్వహించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొంటామని సి పి హెచ్చరించారు.

## ఘనంగా కెమెరా దినోత్సవం





**ఇబ్రహీంపట్నం జూన్ 29(వార్తా ప్రభ ప్రతినిధి):–** మండల పరిధిలోని యువత ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో ఘనంగా కెమెరా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ నల్లమోతు రత్నకుమార్, సెక్రెటరీ, పామర్తి రాంబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఫోటోగ్రాఫర్లు తినిపించి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నల్లమోతు రత్నకుమార్ మాట్లాడుతూ ఏ ఒక్క ఫోటోగ్రాఫర్ గాని వీడియో గ్రాఫర్ గాని ఇబ్బంది పడకుండా యూనియన్ అండగా ఉంటుందని, అందరూ ఒకరిని ఒకరు సహకరించుకుంటూ కార్యక్రమాలు చేసుకోవాలని, స్టూడియోలో దిగే ఫోటోలు విషయంలో అందరూ ఒకే రేటు తీసుకోవాలని లేకపోతే ఐక్యత సమస్యలు వస్తాయని తెలిపారు.సమస్యల రాకుండా చూసుకోవాలని అన్నారు. మధుర క్షణాలను జ్ఞాపకాలుగా మార్చే ఫోటోగ్రాఫర్లను అందరూ గౌరవించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ చిన్న, నాగ చారి, కాసిం, రమేష్, రాజశేఖర్, పెద్దబాబు, నాగమల్లేశ్వరరావు, నరసింహారావు. తదితరులు పాల్గొన్నారు.

## కిరాతకంగా వ్యక్తిని గొంతు కోసి చంపిన గుర్తుతెలియని వ్యక్తులు

**కళ్యాణదుర్గం జూన్ 29(వార్తా ప్రభ ప్రతినిధి):**కళ్యాణదుర్గం సమీపంలో ఉన్న కూరాకులతోట దగ్గర అతి కిరాతకంగా వన్నూరుస్వామి అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు గొంతు కోసి చంపిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మృతుడికి భార్య, ఒక కూతురు, కుమారుడు వున్నారు.

# విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిని సత్కరించిన పేరాబత్తుల రమణ



**విజయవాడ పశ్చిమ, జూన్ 29 : (వార్తా ప్రభ ప్రతినిధి)**ఎంపీగా పార్లమెంట్లో ప్రమాణస్వీకారం చేసి విజయవాడకు విచ్చేసిన విజయవాడ ఎంపీకేశినేని శివనాద్ (చిన్ని)ని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న ఇంటి వద్ద జరిగిన అభినందన కార్యక్రమంలో 48వ డివిజన్ తెలుగుదేశంఅధ్యక్షులు పేరా బత్తుల రమణ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పేరాబత్తుల రమణ మాట్లాడుతూ తమ నాయకులు బుద్ధ వెంకన్న,వాగుల్ మీరాల నాయకత్వంలో తాము ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించేందుకు తమ శాయశక్తులా కృషి చేసినట్లు తెలిపారు.విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని సారధ్యంలో విజయవాడ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలోతెలుగుదేశం నాయకులు మైలవరపు వీరబాబు, 39 వ డివిజన్ తెలుగుదేశం నాయకులు రేగళ్ల లక్ష్మణరావు. తదితరులు పాల్గొన్నారు.

# పటిష్ట ప్రణాళికతో పెన్షన్ల పంపిణీపై దృష్టిపెట్టండి

- జులై 1 ఉదయం 6 గంటలకే పంపిణీని ప్రారంభించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



**విజయవాడ పశ్చిమ జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెరిగిన పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు అందించేందుకు పటిష్ట ప్రణాళికతో, సమన్వయంతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు.ఎన్టీఆర్ భరోసా పథకం కింద చేపట్టే సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ నగరంలోని క్యాంపు కార్యాలయం నుంచి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టర్ సృజన కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా హాజరయ్యారు. లబ్ధిదారులకు వారి ఇళ్లవద్దే పెన్షన్ మొత్తాన్ని అందించే కార్యక్రమం సజావుగా జరిగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీఎస్ దిశానిర్దేశం చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ సృజన డీఆర్‌డీఏ పీడీ, ఎంపీడీవో, మునిసిపల్ కమిషనర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1వ తేదీ ఉదయం ఆరు గంటలకు పెన్షన్ పంపిణీని ప్రారంభించి లబ్ధిదారులందరికీ పెన్షన్ మొత్తం అందించేందుకు కృషిచేయాలన్నారు. గౌరవ ప్రజాప్రతినిధులకు ముందుగా సమాచారమిచ్చి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. జిల్లాలో 2,35,477 మంది పెన్షన్‌దారులకు రూ. 160.53 కోట్ల మేర మొత్తాన్ని అందించాల్సి ఉందని... ప్రతి 50 మంది లబ్ధిదారులకు ఒకరు చొప్పున గ్రామ, వార్డు సచివాలయ, ఇతర ప్రభుత్వ ఉద్యోగులను మ్యాపింగ్ చేసినందున.. మొదటిరోజే 99 శాతం మేర పంపిణీ ప్రక్రియను పూర్తిచేసేందుకు కృషిచేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ సజావుగా జరిగేలా సిబ్బందికి సరైన విధంగా అవగాహన కల్పించాలన్నారు. లబ్ధిదారులకు గౌరవ ముఖ్యమంత్రి లేఖను అందించడంతో పాటు ఎకనాలెడ్జ్‌మెంట్ తీసుకోవాలన్నారు. హెచ్ఐవీ బాధితులకు డీబీటీ ద్వారా పెన్షన్ మొత్తం అందుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ సృజన తెలిపారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# ఆ రెండు నగరాలూ అచ్చిరాలేదా? వైసీపీ నేతల లాజిక్!



**అమరావతి జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఒక చోట ఒకసారి ఓడిపోవచ్చు.. రెండు సార్లు ఓడిపోవచ్చు.. కానీ, పదే పదే ఒకే స్థానంలో ఓడిపోతే.. అచ్చిరాలేదనే అనుకోవాలి. ఇప్పుడు వైసీపీకి కూడా ఇలా అచ్చిరాని నియోజకవర్గాలు ఉన్నాయి. పార్టీ పెట్టిన తర్వాత.. వైసీపీ మొత్తం 25 పార్లమెంటు స్థానాల్లో గత 2019లో 22 చోట్ల విజయం దక్కించుకున్న విషయం తెలిసిందే. ఇక, మూడు చోట్ల మాత్రమే టీడీపీ గెలిచింది. అయితే.. ప్రస్తుతం వైసీపీ 4 స్థానాలకు మాత్రమే పరిమితమైంది. అయితే.. ఈ విషయం కన్నా.. ఓ రెండు స్థానాల్లో ఓటమి మాత్రం పార్టీని కలవరపరుస్తోంది. ఆ రెండు స్థానాలే విజయవాడ, గుంటూరు పార్లమెంటు స్థానాలు. 2014 నుంచి ఇప్పటి వరకు కూడా ఈ రెండు చోట్లా వైసీపీ విజయం దక్కించుకోలేక పోయింది. చిత్రం ఏంటంటే.. ఈ రెండు నియోజకవర్గాల మధ్యలోనే జగన్ నివాసం కూడా ఉంటున్నారు. అయినప్పటికీ.. ఈ రెండు స్థానాల్లో వైసీపీ డింకీలు కొడుతూనే ఉంది. దీంతో వైసీపీకి ఈ రెండు స్థానాలూ కలిసిరాలేదా? అనే సందేహాలు తెరమీదికి వచ్చాయి. 2014లో తొలిసారి వైసీపీ పూర్తిస్థాయిలో పార్లమెంటుస్థానాలకు పోటీ చేసింది. ఈ క్రమంలో విజయవాడ, గుంటూరులో ఉన్న ఎంపీ సీట్లను దక్కించుకోలేక పోయింది. విజయవాడ విషయానికి వస్తే.. వ్యాపార వేత్త కోనేరు రాజేంద్రప్రసాద్ పోటీ చేశారు.భారీగానే డబ్బులు ఖర్చు చేశారు. కానీ, ఆయన ఓడిపోయారు. ఆ తర్వాత కాలంలో ఆయన రాజకీయాలకు దూరమయ్యారు. 2019లో బరిలో దిగిన వ్యాపార వేత్త పీవీపీది కూడా ఇదే పరిస్థితి. ఇక, గుంటూరు స్థానంలోనూ.. వైసీపీ విజయం దక్కించుకోలే క పోయింది. 2014, 2019లో టీడీపీ తరఫున గల్లా జయదేవ్ విజయం దక్కించుకున్నారు. తాజా ఎన్నికలలో పెమ్మసాని విజయం సాధించారు. దీంతో ఈ రెండు నియోజకవర్గాలు కూడా వైసీపీకి కలిసి రాలేదన్న చర్చ ఇప్పుడు జోరుగా సాగుతోంది. అంతేకాదు.. ఈ ప్రభావం భవిష్యత్తుపైనా పడనుందని అంటున్నారు. ఎందుకంటే.. కలిసి రాని నియోజకవర్గాల్లో పోటీకి నాయకులు కూడా జంకుతారు కదా!! సో.. ఇలా వైసీపీ ఈ రెండు చోట్లా పట్టు దక్కించుకోలేక పోయింది.

# బందరును సుందర్ నగరంగా తీర్చిదిద్దాలి-కలెక్టర్ బాలాజీ!!!

**మచిలీపట్నం జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగరాన్ని స్వచ్ఛ సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ శనివారం ఉదయం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్, వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి నగరంలో శానిటేషన్, తాగునీటి సరఫరా, పన్నుల వసూళ్లు, నగర పాలక సంస్థ ఆదాయ వ్యయాలపై సమీక్షించారు. నగరంలోఇంటింటి చెత్త సేకరణ గురించి కలెక్టర్ ఆరా తీశారు. వాహనాల ద్వారా చెత్త సేకరణ రెగ్యులర్గా జరగాలన్నారు.శానిటేషన్ సిబ్బంది డివిజన్ల వారీగా ఎంతమంది ఉన్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆస్తి పన్ను, నీటి పన్ను వసూళ్లు సంబంధించి పెద్ద మొత్తంలో బకాయిలు పడిన వారి నుండి వసూళ్లకు ప్రాధాన్యత నివ్వాలని అధికారుల ఆదేశించారు.

**కోనేరు సెంటర్ లో శానిటేషన్ పరిస్థితి పరిశీలించిన కలెక్టర్**

అనంతరం కలెక్టర్ స్థానిక కోనేరు సెంటర్ సందర్శించి డస్ట్ బిన్ వద్ద పరిస్థితి పరిశీలించారు. శానిటేషన్ విషయంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. పండ్ల వర్తక వ్యాపారులతో మాట్లాడి, నగర పౌరులను కలిసి శానిటేషన్ చెత్త సేకరణ గురించి ఆరా తీశారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వర్తకులు షాపులు మూసే సమయంలో వారి నుండి చెత్త సేకరించాలని సిబ్బందిని ఆదేశించారు. పగలు, రాత్రుళ్ళు నగరంలో రోడ్లపై పశువుల సంచారం ఎక్కువగా ఉంటున్నదని కొంతమంది



పౌరులు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోనేరు సెంటర్లో మైక్ లో మాట్లాడుతూ స్వచ్ఛ సుందర నగరంగా మచిలీపట్నం నగరాన్ని తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ వాహనాల ద్వారా ఇంటింటి చేత్త సేకరణ సక్రమంగా జరిగేందుకు కృషి చేస్తామన్నారు. తమ ఇంటి పరిసరాల పరిశుభ్రత తో పాటు నగరం పరిశుభ్రంగా ఉండేలా ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా పౌరులు సహకరించాలని సూచించారు. నగరంలో శానిటేషన్ పరిస్థితి మెరుగుపరిచేందుకు డివిజన్లలో స్పెషల్ డ్రైవ్ దఫాలుగా చేపడతామన్నారు. ఎక్కువగా చెత్త పోగయ్యే బ్లాక్ స్పాట్స్ గుర్తించాలని, వాటి నివారణకు డస్ట్ బిన్స్ తొలగించి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, కాపలా ఉంచాలని కమిషనర్ను ఆదేశించారు. వాహనాల ద్వారా చెత్త సేకరించే విధానం సంపూర్ణంగా అమలు చేసి, డస్ట్ బిన్ ఫ్రీ నగరంగా తీర్చి దిద్దుటకు చర్యలు తీసుకోవాలన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు

# బుద్ధా వెంకన్న నా గెలుపు కోసం పడిన శ్రమ జీవితంలో మర్చిపోలేను

- విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- కేశినేని శివనాథ్ (చిన్ని)కిఅభినందన సభ ఏర్పాటు చేసిన బుద్ధా వెంకన్న
- రథం సెంటర్ నుంచి బుద్ధా నివాసం వరకు ర్యాలీకి భారీగా తరలివచ్చిన కార్యకర్తలు
- తీర్చుకోలేని రుణం బుద్ధా, నాగుల్ మీరా ప్రోత్సాహం
- ఒకే మాట, ఒకే బాట..మేమంతా ఒక్కటే
- ఇకపై వ్యక్తి నిర్ణయాలు లేవు..అన్ని సమిష్టి నిర్ణయాలే
- పదవులు,అవకాశాలు సీనియర్ నాయకులకే ఛాన్స్





**విజయవాడ పశ్చిమ జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తన రాజకీయ ప్రయాణ ఆరంభంలో వెన్నుతట్టి ప్రోత్సహించటంతో పాటు, విజయవాడ పార్లమెంట్ ఎంపి గా భారీ మెజార్టీతో విజయం సాధించే వరకు అండదండగా వుండి కష్టపడిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా రుణం జీవితంలో తీర్చుకోలేనని విజయవాడ పార్లమెంట్ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. పార్లమెంట్ లో విజయవాడ ఎంపీ గా కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రమాణ స్వీకారం చేసి విజయవాడకి విచ్చేసిన సందర్భంగా శనివారం బుద్ధా వెంకన్న తన నివాసం వద్ద కేశినేని శివనాథ్ కి భారీ అభినందన సభ ఏర్పాటు చేశారు. రథం సెంటర్ వద్ద ఎంపి కేశినేని శివనాథ్ కి పూలమాలతో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి బుద్ధా నివాసం వరకు ఓపెన్ టాప్ జీప్ లో కేశినేని శివనాథ్ ను ఊరేగింపుగా తీసుకువెళ్లారు. భారీ సంఖ్యలో వచ్చిన కార్యకర్తలకు, అభిమానులకు విక్టరీ సింబల్ చూపిస్తూ కేశినేని శివనాథ్ ముందుకి సాగారు. మహిళ కార్యకర్తలు ఎంతో ఆనందంతో నృత్యాలు చేశారు.రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా సభాధ్యక్షత వహించిన ఈ సభలో ఎంపి కేశినేని శివ నాథ్ ను తెలుగుదేశం నాయకులు చెన్నుపాటి శ్రీను , నాగుల్ మీరా, బుద్ధా వెంకన్న శాలువా,పూలమాలతో సత్కరించి రాజదండం కలిగిన జ్ఞాపికను అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తన రాజకీయ ప్రయాణం మొదలైన వెంకన్న ఇంటికి ప్రమాణ స్వీకారం చేయగానే వస్తానని మాట ఇచ్చాను .. ఆ ప్రకారమే ప్రమాణస్వీకారం తర్వాత మొదటిగా ఇక్కడికే రావటం జరిగిందన్నారు. రాజకీయంగా తనని బుద్ధా వెంకన్న, నాగుల్ మీరా ప్రోత్సహించి అండగా నిలబడ్డారని తెలిపారు. వారి ప్రోత్సాహంతోనే ధైర్యంగా రాజకీయాల్లో అడుగుపెట్టానన్నారు. ఎన్నికల సమయంలో పార్టీ కోసం త్యాగాలు చేసి పార్టీ గెలుపు కోసం చిత్త శుద్ధిగా కృషి చేసే నాయకులు కొంతమందే వుంటారు. వారిలో బుద్ధా వెంకన్న ముందుంటారని పేర్కొన్నారు. వెంకన్న తన ఎమ్మెల్యే సీటు కోసం కంటే తనకి ఎంపి సీటు రావాలని ఎక్కువ ఆరాటపడటంతో పాటు కష్టపడ్డాడని చెప్పుకొచ్చారు. ఏ మీటింగ్ లో ఎలా మాట్లాడాలి..ప్రజలతో ఎలా మమేకం కావాలి..కార్యకర్తలతో ఎలా నడుచుకోవాలనే అంశాలపై నాగుల్ మీరా ఇచ్చిన సలహాలు సూచనలు తన కి గెలుపుకి ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలియజేశారు. వీరిద్దరి సాయం ఎప్పటికి మర్చిపోలేనన్నారు. తన కోసం కష్టపడిన వీరిద్దరితోపాటు పార్టీ కష్టకాలంలో అండగా నిలబడి పోరాడిన జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, చెన్నుపాటి శ్రీనుకి కూడా సముచిత పదవులు దక్కే విధంగా కృషి చేస్తానని మాట ఇచ్చారు.

**మేమంతా ఒక్కటే....**తనకి బుద్ధా వెంకన్న మధ్య ఎలాంటి విబేధాలు లేవన్నారు. ఏ కుటుంబంలో నైనా చిన్న చిన్న మనస్పర్ధలు వస్తుంటాయి.ఆ తర్వాత కలిసి ప్రయాణం చేయటం సహజం అని తెల్చి చెప్పారు. తాము కూడా అంతే అని చెప్పుకొచ్చారు. ఏదైనా విషయం ఇద్దరం మనసులోనే పెట్టుకునే వ్యక్తులం కాదు. ఏ విషయం మీద అయినా డిబెట్ జరగాలి. . మనసులో పెట్టుకుని బాధ పడటం కంటే బయటికి చెప్పటమే మంచిది. అప్పుడే మనసులోని విషయాలు బయటికి వస్తాయి. ఇద్దరం మా అభిప్రాయాలు బయటికి చెప్పేకున్నాం. అయిపోయింది. అది పెద్ద సమస్యే కాదు మాకు. ఎవరు ఏమి చెప్పినా ఆ మాటలు పట్టించుకోవద్దు...మేమంతా కలిసే వుంటాం..ఒకే మాట..ఒకే బాట...మేమంతా ఒక్కటే అని కేశినేని శివనాథ్ తెలిపారు.

**సీనియర్ నాయకులకే ఛాన్స్...**ఈ నియోజక వర్గంలో పార్టీ కోసం ఇబ్బందులు పడుతూ, ఆర్థికంగా నష్టపోయిన నాయకులు, కార్యకర్తలు వున్నారు . వారందరికీ నాయకులతో మాట్లాడి సముచిత స్థానాలు కల్పించేందుకు, తగిన విధంగా న్యాయం చేసేందుకు కృషి చేస్తానని ఎంపి కేశినేని శివనాథ్ కార్యకర్తలకు, నాయకులకు మాట ఇచ్చారు. అలాగే పశ్చిమ నియోజకవర్గంలో చాలా మంది సీనియర్ నాయకులు వున్నారు. వారికి పదవుల్లో అన్యాయం జరిగింది. వారందరికీ తప్పకుండా న్యాయం జరిగే విధంగా వ్యవహరిస్తానని భరోసా ఇచ్చారు.అంతే కాదు పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యం ఇవ్వమని...పార్టీలోని సీనియర్ నాయకులకే అవకాశాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఒక వేళ పార్టీలోకి కొత్తగా ఎవరినైనా ఆహ్వానించాలంటే అందరం కలిసి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎంపి కేశినేని శివనాథ్ సన్మానంకి ముందు నాగుల్ మీరా, కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడారు. అనంతరం బుద్ధా వెంకన్న మాట్లాడుతూ..... కేశినేని శివనాథ్ ఎంపిగా హ్యాట్రిక్ సాధించే వరకు కష్టపడతానని, ఆయన వెంటనే వుంటానన్నారు. అలాగే టీమ్ టిడిపి విజయవాడకి ఎంపి కేశినేని శివనాథ్ ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమ్మడి చంటి, తెలుగు యువత నాయకులు కాంద్రేగుల రవీంద్ర, పార్టీ నాయకులు పేరబత్తుల రమణ, కామా దేవరాజు, కొట్టేటి హనుమంతురావు, ఈగల సాంబ, నందకుమారి, తుపాకుల రమణమ్మ,పత్తి నాగేశ్వరరావు, మైలవరపు వీరబాబు,గుర్రం కొండా, గంగాధర రెడ్డి, కుంచెం దుర్గారావు,వల్లభనేని ప్రసన్నలక్ష్మీ,పీతాని పద్మ, షేక్ అపనుల్లా, బడుగు వెంకన్న , శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించిన మంత్రి కొల్లు రవీంద్ర!!!



**మచిలీపట్నం జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజల సమస్యలను పరిష్కరించి వారి కళ్ళల్లోని ఆనందాన్ని ఆస్వాదిస్తామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. స్థానిక బృందావన థియేటర్ పక్కన గల నియోజకవర్గ టీడీపి కార్యాలయంలో ఆయన శనివారం ఉదయం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఓపిగ్గా ఆలకించిన ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి శనివారం ఉదయం 8 గంటల నుండి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఆ రోజు ప్రత్యక్షంగా తమ సమస్యలను విన్నవించుకోవచ్చని, మిగతా రోజుల్లో తమ సమస్యలకు పార్టీ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు. నేడు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజల నుండి మూడొందలకు పైగా అర్జీలను స్వీకరించామని, ఆయా సమస్యలపై సంబంధిత శాఖాధికారులతో చర్చించి, సమస్య తీవ్రతను బట్టి ప్రాధాన్యత క్రమంలో అర్జీదారుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి డివిజన్లో పర్యటిస్తామన్నారు. ఎంతోకాలంగా నగరవాసులను పట్టిపీడిస్తున్న డ్రైనేజీ, పారిశుద్ధ్యం సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులతో వచ్చే నెల మొదటి తేదీన ఉదయం 6 గంటల నుండి ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెంచిన రూ.4 వేల పింఛను జూలై 1న అందిస్తామని, ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు పెంచిన రూ 4 వేలను కలుపుకొని మొత్తం రూ.7 వేలు ఆ రోజున లబ్ధిదారులకు అందించనున్నట్లు తెలిపారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలను దశలవారీగా అమలుపరుస్తూ అర్హులైన లబ్ధిదారులందరికీ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బండి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ నాగేశ్వరరావు, పార్టీ నాయకులు లంకె నారాయణ ప్రసాద్, మీనవల్లి నాగేశ్వరరావు, గోపు సత్యం, వెంకట్, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ- కమిషనర్

**చిత్తూరు జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని పింఛను లబ్ధిదారులకు జూలై 1వ తేదీ (సోమవారం) ఉదయం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను వారి ఇంటి వద్దనే పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నగర కమిషనర్ డా. జె అరుణ శనివారం సాయంత్రం చెప్పారు. నగరపాలక పరిధిలోని 50 వార్డుల పరిధిలో పింఛన్ల పంపిణీకి సంబంధించి యాక్షన్ ప్లాన్ రూపొందించి అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.



# తొలి అడుగు: కష్టాన్ని ఇష్టంగా ఎత్తుకున్న చంద్రబాబు..!



**అమరావతి జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తొలి అడుగు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. 20 రోజులకు ప్రభుత్వం తొలి అడుగు వేయ నుంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన సంచలన హామీలను అమలు చేసేందుకు నడుం బిగించింది. దీని లో భాగంగా.. జూలై 1వ తేదీన కీలకమైన అడుగు పడనుంది. అయితే.. ఇది తప్పదు.. చేయాల్సిందే అనే భావన ఉండడం గమనార్హం. ఎందుకంటే.. ఇతర సూపర్ సిక్స్ పథకాలకు.. జూలై 1న అమలు చేస్తున్న పథకాలకు కూడా వ్యత్యాసం ఉంది.పింఛన్లను సమయానికి అందిస్తామని.. ఎన్నికలకు ముందు చెప్పారు. పైగా.. దీనికి టైం బౌండ్ పెట్టారు. దీంతో పింఛన్లను జూలై 1న ఖచ్చితంగా అందించాల్సి ఉంది. ఇతర సూపర్ సిక్స్‌పథకాలకు పెద్దగా సమయం అయితే పెట్టలేదు. దీంతో అవి లేటయ్యే అవకాశం కనిపిస్తోంది. అయితే.. తొలి అడుగు వేస్తున్న చంద్రబాబు సర్కారుకు.. ఇదేమంత ఈజీ వ్యవహారం కాదు. పింఛన్లను రూ.1000 చొప్పున పెంచాలి. ఇదేసమయంలో దివ్యాంగులకు రూ.3000 పెంచాలి.ఈ రెండు చాలా కీలకం. ఇక, ఇతర వ్యాధులతో ఇబ్బంది పడుతున్నవారి సంఖ్య వేలల్లోనే ఉంటుంది కనుక.. ఆ విషయంలో రూ.5 నుంచి 15వేలకు పెంచినా.. సర్కారుకు ఇబ్బంది లేదు. కానీ, సాధారణ పింఛనును రూ.3000 లనుంచి 4 వేలకు పెంచడంతో ఇది 50 లక్షల మంది పై ప్రభావం చూపనుంది. అంటే.. నెలకు రూ. 5 కోట్ల కుపైగానే భారం పడనుంది. ఇక, దివ్యాంగుల పింఛన్‌ను రూ.3 వేల నుంచి 6 వేలకు పెంచారు. ఇది కూడా.. 5-8 లక్షల మధ్య ఉన్నవారికి వర్తింప చేయాలి.దీంతో ఇంత పెద్ద మొత్తం సమీకరించడం.. అంటే ఇప్పుడున్న పరిస్థితిలో ఇబ్బందే. అయినా.. కూడా తొలి అడుగు కావడం.. సర్కారుపై రాష్ట్రంలో చాలానే ఆశలు ఉండడంతో చంద్రబాబు.. కష్టమే అయినా.. ఇష్టంగానే అమలు చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. దీనికి గాను కేంద్రంనుంచి సాయం తీసుకుంటున్నారు. శనివారం సాయంత్రానికి అన్ని బ్యాంకుల్లోనూ సంక్షేమ పింఛను కు సంబంధించిన నిధులను రెడీ చేయనున్నారు. తద్వారా.. ఇప్పటి వరకు చంద్రబాబుపై ఉన్న సంక్షేమ పథకాలకు, ఉచిత పథకాలకు వ్యతిరేకమనే ముద్రను తుడుచుకునే ప్రయత్నం చేస్తుండడం గమనార్హం.

# కొత్త క్రిమినల్ చట్టాల హ్యాండ్‌బుక్ మరియు మొబైల్ అప్లికేషన్ "సమాహార" ప్రారంభం




**హైదరాబాద్ జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**,కొత్త క్రిమినల్ చట్టాలు జూలై 1, 2024 నుండి అమల్లోకి రానున్నాయి. ఈ ముఖ్యమైన మార్పు సందర్భంలో, ప్రాసిక్యూషన్స్ డిపార్ట్మెంట్ సమగ్ర హ్యాండ్‌బుక్‌ను సిద్ధం చేసింది. ఈ హ్యాండ్‌బుక్‌లో చట్టంలోని విభాగాల సంక్షిప్త వివరణలు, పోలిక పట్టికలు, రెడీ రిఫరెన్సులు, మార్గదర్శకాలు, మూడు ప్రధాన క్రిమినల్ చట్టాలపై వివరణలు ఉన్నాయి. ఇది కొత్త క్రిమినల్ చట్టాలను అమలు చేయడానికి ప్రాసిక్యూటర్లు మరియు పోలీసు అధికారులకు అవసరమైన ముఖ్యమైన వనరు అవుతుంది. అదనంగా, తెలంగాణ ప్రాసిక్యూషన్స్ డిపార్ట్మెంట్ "సమాహార" అనే మొబైల్ అప్లికేషన్‌ను అభివృద్ధి చేసింది. ఈ యాప్ కొత్త చట్ట నిబంధనలను సులభంగా ఆకస్మికంగా పొందడానికి మరియు మెరుగైన అర్థం చేసుకోవడానికి పోలిక పట్టికలను అందిస్తుంది. ప్రజలలో అవగాహన పెంచడానికి, విభాగం మూడు కొత్త చట్టాల ప్రాముఖ్యతను వివరిస్తూ చిన్న వీడియోలు మరియు ఆడియో క్లిప్‌లను సృష్టించింది. ప్రాసిక్యూటర్ల డెడికేటెడ్ టీం, జి. వైజయంతి, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, తెలంగాణ రాష్ట్రం యొక్క మార్గదర్శకత్వంలో కొత్త చట్ట నిబంధనలను సులభీకరించి రూపొందించారు. జి. వైజయంతి, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, తెలంగాణ రాష్ట్రం, హ్యాండ్‌బుక్ మరియు మొబైల్ అప్లికేషన్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, వీటిని ప్రత్యేకంగా ప్రాసిక్యూటర్లు మరియు అన్వేషణ సంస్థల అవసరాలకు అనుగుణంగా రూపొందించారని అన్నారు. ఇతర సంస్థలు రూపొందించిన అప్లికేషన్‌లు మరియు పుస్తకాలతో పోల్చితే, హ్యాండ్‌బుక్ మరియు మొబైల్ అప్లికేషన్‌లో నేరాలపై సమాచారం కలిగిన ప్రత్యేక పట్టికలు ఉన్నాయి, జప్తు, సంయమనం మరియు విచారణ సామర్థ్యం వంటి వివరాలు ఉంటాయి, ఇవి ఇతర అప్లికేషన్‌లు మరియు పుస్తకాలతో పోల్చితే విస్తృతమైనవి. డా. జితేందర్, ప్రిన్సిపల్ సెక్రటరీ (హోం), తెలంగాణ ప్రభుత్వంలో ఒక విజనరీ అధికారి, ఈ వినూత్నతను సముచితంగా ప్రశంసించారు. ఈ వనరులను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన వైజయంతి, డీఓపీ, తెలంగాణను ప్రశంసించారు. మొబైల్ అప్లికేషన్ మరియు హ్యాండ్‌బుక్ యొక్క వినియోగం మరియు కార్యకలాపాలను అర్థం చేసుకోవడానికి వీటిని అభివృద్ధి చేసిన ప్రయత్నాలను గుర్తించారు. ఈ పరికరాలు కొత్త చట్టాలను సమర్థవంతంగా మరియు సమర్థవంతంగా అమలు చేయడంలో ముఖ్యమైనవి అని ఆయన అన్నారు. క్రిమినల్ న్యాయ వ్యవస్థను మెరుగుపరచడానికి తెలంగాణ ప్రాసిక్యూషన్ డిపార్ట్మెంట్ ముందుచూపు మరియు కట్టుబాటు తీరుపై ప్రశంసించారు. కొత్త చట్టాల అన్వేషణ కోసం ప్రాసిక్యూటింగ్ అధికారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మొబైల్ అప్లికేషన్‌ను సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మొబైల్ అప్లికేషన్, హ్యాండ్‌బుక్ మరియు అవగాహన వీడియోలు 2024 జూన్ 29 న హన'బుల్ డా. జితేందర్, ప్రిన్సిపల్ సెక్రటరీ (హోం), తెలంగాణ ప్రభుత్వం ద్వారా అధికారికంగా ఆవిష్కరించబడ్డాయి. ఈ ప్రారంభం తెలంగాణలో కొత్త క్రిమినల్ చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ఒక ముఖ్యమైన అడుగు సూచిస్తుంది."

# షీలా బిడే కమిటీ సిఫార్సులను అమలు చేయాలని కేంద్రాన్ని కోరుతాం

- తెలంగాణ లో ఉన్న మున్సిపల్ శాఖ కు సంబంధించిన ఉమ్మడి ఆస్తుల వివరాల పై ఆరా తీసిన మంత్రి
- విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన ఆస్తులపై మంత్రి నారాయణ సమీక్ష

**విజయవాడ :జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర పునర్విభజన జరిగి పదేళ్లు పూర్తయింది. చట్టంలో పేర్కొన్నట్లుగా హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు కూడా ముగిసింది. అయినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉమ్మడి ఆస్తుల విభజన ఇంకా పూర్తి కాలేదు. ఇప్పటికే వేల కోట్ల ఆస్తులు ఉన్న సంస్థల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా తొమ్మిది,పదో షెడ్యూల్ లో ఉన్న సంస్థల మధ్య విభజన ఇంకా కొలిక్కి రావడం లేదు. ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లు ఆంధ్ర ప్రదేశ్ – తెలంగాణ రాష్ట్రాలు జనాభా ప్రాతిపదికన ఆస్తులు,అప్పులు పంపిణీ చేసుకోవాలని ఉంది. కానీ ఆ తర్వాత పంపకాల విషయంలో ఎక్కడ ఉన్నవి ఆ రాష్ట్రానికే చెందాలని తెలంగాణ ప్రభుత్వం కొత్త అంశాన్ని తెరమీదకు తెచ్చింది. దీంతో ఇప్పటికీ కొన్ని సంస్థలు విషయంలో పీటముడి వీడటం లేదు. ఇలాంటి సంస్థల్లో కొన్ని సంస్థలు మున్సిపల్ శాఖకు చెందినవి కూడా ఉన్నాయి. అలాంటి సంస్థలపై పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ అధికారులతో సమీక్ష చేశారు. విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో హౌసింగ్ బోర్డు, సంబంధిత అధికారులతో మంత్రి నారాయణ చర్చించారు.

**షీలా బిడే కమిటీ నివేదిక ప్రకారమే ముందుకెళ్లాలని నిర్ణయం** హైదరాబాద్ లో ఉన్న ఏపీ హౌసింగ్ బోర్డు,డెక్కన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ల్యాండ్ హోల్డింగ్స్ ఆస్తులపై గతంలోనే ఆస్తులు,అప్పులు జనాభా ప్రాతిపదికన విభజించడమైంది. విభజన ప్లాన్ ను కూడా అధికారుల కమిటీ ముందుంచారు. సదరు ప్లాన్ ను పరిశీలించిన తర్వాత ఎక్స్ పర్ట్ కమిటీ కొన్ని సిఫార్సులు చేసింది.. ఈ సిఫార్సులను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా అక్కడ ప్రస్తుతం పెండింగ్ లో ఉన్నట్లు అధికారులు వివరించారు. ఏపీ హౌసింగ్ బోర్డు లెక్కల ప్రకారం తెలంగాణ నుంచి సుమారు 5170 కోట్లు ఆంధ్రప్రదేశ్ కు రావాల్సి ఉంది.ఆయా సంస్థల ఆస్తులకు సంబంధించిన సుప్రీంకోర్టు,హై కోర్టుల్లో ఉన్న కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశానికి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ హాజరయ్యారు.



# మైనర్ బాలికకు మళ్ళీ పెళ్లి

- సమాచారం ఇచ్చిన స్పందించని 1098, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్
- దళితులైనందుకే తమపై వివక్ష చూపుతున్నారంటున్న యెర్రా స్వరూప రాణి



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రేమించి పెళ్లి చేసుకున్న తన కుమారుడు ధనుంజయ్ పై, తమపై ఫోక్సో కేసు పెట్టి జైలుకు పంపిన అధికారులు నేడు అదే మైనర్ బాలికను వేరే అబ్బాయితో పెళ్లి చేసిన వారిపై కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలనీ యెర్రా స్వరూప రాణి అధికారులను వేడుకుంది. దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళితే కెఎస్ఎం ఏరియాకు చెందిన బాలికను నవభారత్ ప్రాంత వాసి ధనుంజయ్ ప్రేమించుకుని ఇంట్లో ఎవరికీ చెప్పకుండా పెళ్లి చేసుకున్నారు. కానీ అమ్మాయి మైనర్ అవడంతో ధనుంజయ్ పై అతని తల్లి యెర్రా స్వరూప రాణి, పిన్ని పై కూడ ఫోక్సో కేసు పెట్టారు. ఇటీవల ధనుంజయ్ జైలు నుండి విడుదలైన నేపథ్యంలో అమ్మాయి మేజర్ అయిన తర్వాత పెళ్లి చేస్తామని చెప్పిన బాలిక బంధువులు కొద్దిరోజుల క్రితం వేరే వ్యక్తితో అమ్మాయికి పెళ్లి చేసే ప్రయత్నం మొదలుపెట్టారు. ఇదే విషయాన్ని బాలిక యెర్రా స్వరూప రాణికి తెలియచేసింది. మైనర్ బాలికకు వేరే అబ్బాయితో పెళ్లి చేస్తున్నారని 1098, చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు చెప్పిన కూడ ఎవరు స్పందించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దళితులైన తమకు న్యాయం చేయడానికి అధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారో అర్థం కావడం లేదని మైనర్ వివాహం అంటూ మా అబ్బాయిని జైలుకు పంపిన అధికారులు మళ్ళీ జరిగిన మైనర్ వివాహంపై స్పందించి వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు


- విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు
- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- గుట్కా,మట్కా,జూదం,బెట్టింగులకు చెక్ పెట్టండి
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జులై ఒకటో తేదీ నుండి అమలు కానున్న మూడు కొత్త క్రిమినల్ చట్టాల పట్ల పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కేసుల నమోదు,విచారణ విషయంలో ఏవైనా సందేహాలు తలెత్తితే ఉన్నతాధికారుల సలహాలు,సూచనలతో వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి "క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్" ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా బాధ్యతగా ప్రతి ఒక్కరోజు పనిచేయాలని సూచించారు. దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్ధాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహారించాలని తెలిపారు. గుట్కా,మట్కా,జూదం,బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు. సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రౌడీషీటర్లు పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామీ,ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు సీఐలు,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు

# సీఎం చంద్రబాబును కలిసిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

- రాష్ట్రంలో నేషనల్ హైవే పెండింగ్ పనుల వివరాలు అందజేత




**మంగళగిరి,జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో వున్న నేషనల్ హైవే పనుల వివరాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి వివరించారు. శనివారం మంగళగిరిలో టిడిపి ప్రధాన కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలవటం జరిగింది. పార్లమెంట్ సమావేశాలకు హాజరైన ఎంపి కేశినేని శివనాథ్ ఢిల్లీలో ఎన్.హెచ్.ఎ.ఐ ద్వారా, జాతీయ రహదారి రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖల ద్వారా రాష్ట్రంలో పెండింగ్ లో వున్న నేషనల్ హైవే పనుల వివరాలు సేకరించారు. ఆ వివరాలను ఓ నివేదిక గా తయారుచేసి అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు దూండీ రాకేష్ పాల్గొన్నారు.

# ఏపీ వైద్య ఆరోగ్య శాఖకు నాలుగు యన్ క్యూఎయస్ అవార్డులు




**అమరావతి జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ నాలుగు జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల అవార్డులను కైవసం చేసుకుంది. వైద్య ఆరోగ్య శాఖ వసతుల్లో ఉన్నత ప్రమాణాల్ని పాటించి ఎన్ క్యూఎయస్ గుర్తింపు పొందిన రాష్ట్రంలోని నాలుగు ఆరోగ్య సంరక్షణ వసతులకు కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ మంత్రిత్వ శాఖ ఈ జాతీయ స్థాయి పురస్కారాలకు ఎంపిక చేసింది. కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ గణపతి రావ్ జాదవ్ చేతుల మీదుగా న్యూఢిల్లీలో ఈ అవార్డుల్ని అందుకోవడం పట్ల ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్, యన్ హెచ్ యం యం.డి డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారుల్ని శనివారం అభినందించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్టేట్ నోడలాఫీసర్ డాక్టర్ విజయలక్ష్మి, పీఓ సుబ్రమణ్యం, క్వాలిటీ అష్యూరెన్స్ పీవో డాక్టర్ రమాదేవి బృందాన్ని ఆయన అభినందించారు. జాతీయ నాణ్యతా ప్రమాణాలకనుగుణంగా వైద్య ఆరోగ్య సేవల్ని మెరుగు పర్చాలని కమీషనర్ ఈ సందర్భంగా సూచించారు. వైద్య ఆరోగ్య , వైద్య విద్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ , స్పెషల్ సియస్ ఎం.టి.కృష్ణ బాబు దిశానిర్దేశం మేరకు వైద్య ఆరోగ్య శాఖకు ప్రజల్లో గుర్తింపు లభించేలా అంకిత భావంతో పని చేయాలని ఆయన కోరారు. వైద్య ఆరోగ్య వసతుల్లో ఉన్నత ప్రమాణాల్ని అమలుచేయడం ద్వారా మరిన్ని జాతీయ స్థాయి అవార్డుల్ని అందుకోవాలని ఆయన సూచించారు. గుంటూరు జిల్లాపొన్నూరు సిహెచ్ సీ, డ్రైవర్స్ కాలనీ యుపీహెచ్సీ, విజయనగరం జిల్లా గరివిడి పీహెచ్ సీ, కృష్ణా జిల్లా దొండపాడు హెల్త్ వెల్నెస్ సెంటర్ యన్ క్యూఎయస్ అవార్డులను కైవసం చేసుకున్నాయి.

# తప్పు చేస్తే ఎవరైనా ఒకటే!!

- డిపార్ట్మెంట్ పరంగా కఠిన చర్యలు తప్పవు
- రూల్స్ అతిక్రమించిన "కానిస్టేబుల్"పై వేటు
- ఎం.శ్రీనివాస్, రామగుండం కమిషన్ ఆఫ్ పోలీస్



**పెద్దపల్లి/ రామగుండం: జూన్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** తప్పు చేస్తే ఎవరైనా ఒకటే అని నిరూపిస్తూ డిపార్ట్మెంట్ పరంగా కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరిస్తూ రూల్స్ అతిక్రమించిన సిహెచ్ సదానందం అనే "కానిస్టేబుల్"పై వేటు వేశారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు సదానందంను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిన సిపి ప్రకటనలో వివరాలను వెల్లడించారు. పోలీస్ వ్యవస్థకు, ప్రతిష్టకు భంగం కలిగే విధంగా ఎవరు ప్రవర్తించిన సీరియస్ యాక్షన్ ఉంటుందని ప్రకటన పరంగా హెచ్చరించారు.

# ఘనంగా బిజెపి నాయకులు పోతిన వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు



**విజయవాడ పశ్చిమ , జూన్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బిజెపి సీనియర్ నాయకులు పోతిన వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు శనివారం సాయంత్రం కొత్తపేట దూది ఫ్యాక్టరీ వీధిలోని ఆయన స్వగృహం వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు ,కార్యకర్తలు విచ్చేసి పోతినకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల మనిషి, రాజకీయ దురంధరుడైన పోతిన వెంకటేశ్వరరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పోతిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి విజయం తనలో నూతన ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వై.సుజనా చౌదరి ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో (ఎన్డీఏ) సీనియర్ తెదేపా నాయకులు బొమ్మసాని సుబ్బారావు, మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్ , దాడి అప్పారావు, దుర్వేసుల హుస్సేన్, ప్రముఖ న్యాయవాదులు గోగుశెట్టి వెంకటేశ్వరరావు, రాంపిళ్ళ శ్రీనివాసరావు, చిట్టినగర్ అమ్మవారి దేవస్థానం కమిటీ గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, రాంపిళ్ళ శ్రీనివాసరావు మాస్టారు, భరత్ ,పోతిన అచ్యుతరావు, పోతిన అవినాష్, దొడ్ల రాజా, బి శివకుమార్ పట్నాయక్, తంగెళ్ల రాము,పట్నాల హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన రాచకొండ కమిషనర్

- పాల్గొన్న పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సిహెచ్ భద్రారెడ్డి.




**హైదరాబాద్/ఎల్బీనగర్,జూన్29, (వార్తప్రభ):**రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ శనివారం పదవీ విరమణ పొందిన మహ్మద్. షర్ఫుద్దీన్ సిద్దిక్, ఎస్సై కంట్రోల్ రూమ్, పి.శివ కుమార్ గౌడ్, ఎఎస్ఐ, సిసిఆర్బి, యం.కిషన్, ఏ ఆర్ హెచ్ సి 3298 సి ఏ ఆర్ అంబర్‌పేట్, టి.విజయ బాబు, ఏ ఆర్ హెచ్ సి 3472 సి ఏ ఆర్ అంబర్‌పేట్, బి.అర్జున్ కుమార్, స్కావెంజర్, సి ఏ ఆర్ అంబర్‌పేట్ లకు సీపీ తరుణ్ జోషి తన కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...ఇన్ని రోజులు పోలీసుశాఖలో సమర్థవంతంగా క్రమశిక్షణతో పనిచేసి సేవలు అందించినందుకు అభినందించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో శ్రీమతి పి.ఇందిర, డీసీపీ అడ్మిన్, శ్రీమతి , శ్రీధర్ రెడ్డి, ఎసిపి స్పెషల్ బ్రాంచ్, అకౌంట్స్ అధికారి ప్రదీప్ కుమార్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అవ్వ తాతలకు పెన్షన్ పండుగ

- మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్



**ఇబ్రహీంపట్నం జూన్ 29(వార్తా ప్రభ ప్రతినిధి):-** జులై 1 నుండి అవ్వదాతలకు పెన్షన్ పండగ అని అన్నారు మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్. పెంచల పంపిణీ పై కొండపల్లిలో ఏర్పాటుచేసిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన మూడు నెలల బ్యాలెన్స్ కలిపి జూలై 1వ తేదీ న 7 వేల రూపాయలు అవ్వ తాతలు అందజేస్తామని తెలిపారు. గతంలో ఏనాడు ఇంత పెద్ద మొత్తం అవ్వతాతలకు ఇచ్చిన దాకలాలు లేవని,అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణంలో నియోజకవర్గం లో పెన్షన్ లు పంపిణీలో పాల్గొనాలని నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే వసంత పిలుపునిచ్చారు. ప్రతి మనిషి కష్టం తెలిసిన నాయకుడు చంద్రబాబు అని ఆయన సారధ్యంలో తప్పకుండా రాష్ట్రం సంక్షేమం అభివృద్ధిలో దూసుకెళ్తుందని అన్నారు. తాను కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

# కాకర్లమూడి లో విద్యార్థులకు స్కూల్ కిట్లు పంపిణీ చేసిన కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన,జూన్ 29 (వార్తాప్రభ) :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం వారు సరఫరా చేసే స్టూడెంట్ కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ రోజు కాకర్లమూడి గ్రామంలోనీ ప్రాథమికోన్నత పాఠశాల నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కావున విధ్యార్థులు అందరు చక్కగా చదువుకుని విద్యావంతులు కావాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి 1 దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ చదువుకోవడం వలన క్రమశిక్షణ అలవడుతుందని ప్రతీ ఒక్కరి జీవితంలో ఇది చాలా ముఖ్య మని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి 2 వై వి హరనాథ్ మాట్లాడుతూ పెడన అర్బన్ మరియు రూరల్ కలిపి మొత్తం 67 ప్రభుత్వ పాఠశాలల్లో 1వ నుండి 10వ తరగతి చదివే 4214 మంది విద్యార్థులు ఈస్టూడెంట్ కిట్ ద్వారా లబ్ధి పొందనున్నారని అన్నారు.ఇందులో భాగంగా చదువుకునే పిల్లలకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు 3 జతల యూనిఫాం క్లాత్ నోటు పుస్తకాలు బ్యాగు బూట్లు డిక్షనరీ బెల్టు లు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ చేతుల. మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అర్జా వెంకట నగేష్ టీడీపీ మండల అధ్యక్షులు శ్రీ శలపాటి వీర ప్రసాద్ టీడీపీ కార్యదర్శి శీరం ప్రసాద్ సర్పంచ్ పరసా లక్ష్మీ కామేశ్వర రావు ప్రధానోపాధ్యాయులు హేమమాలిని కె.వి. మహాలక్ష్మి ఉపాధ్యాయులు గ్రామస్తులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రామ ప్రసాద్ కు ఘనంగా వీడ్కోలు



**కాకినాడ,జూన్ 29 (వార్తాప్రభ) :** తపాలా శాఖలో 31సంవత్సరములు సుదీర్ఘ సేవలు అందించి అసిస్టెంట్ పోస్టు మాస్టారు హెచ్ ఏస్.జి 11 క్యాడర్ లో పదవీ విరమణ చేసిన వి.రామ ప్రసాద్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. పోస్టు మాస్టర్ వెంకటేశ్వరరావు, అధ్యక్ష తన జరిగిన వీడ్కోల సమావేశంలో అసి స్టెంట్ ఎఎస్పీ సిచ్.శ్రీనివాసు కాకినాడ సౌత్ ఐపీఓ లక్ష్మణ్ సామర్లకోట పోస్టు మాస్టర్ టి.అమ్మి రాజు, పిఆర్ ఐ.పి కె.ప్రసాదరావు, పాల్గొని దుశ్శాలువాలు, జ్ఞాపికలతో రామ్ ప్రసాద్ దంపతులను ఘనంగా సత్కరించారు. తపాలా శాఖలో రామ్ ప్రసాద్ చేసిన సేవలను మరువలేనివి అని ఈ సందర్భంగా ఏస్.సి. ఎస్ .టి.వెల్ఫేర్ అసోసియేషన్. కార్యదర్శి వి.వి.వి సత్యనారాయణ కూడా సెల్ బ్రేట్ చేసి వారు అసోసియేషన్ సేవలు ఎప్పటికీ మరవలేనివి అని అన్నారు. లోకల్ సబ్ పోస్టు ఆఫీస్ సిబ్బంది కూడా సత్కరించినారు. అలాగే తురగా సూర్యారావు,ఎం. శ్రీనివాసరరావు, టి.వి రమణారావు, ఎన్. త్రినాధరావు,ఎన్.భాస్కరరావు. జి.ఎస్.ఎస్ సర్వేశ్వరరావు, వి.నగేష్ వై.ఉదయ కామేశ్వరి,సిఎచ్.నాగేశ్వరరావు పాల్గొని దుశ్శాలువా,పూల గుచ్ఛాలతో సత్కరించి. ఆల్ ఇండియా పోస్టల్ అండ్ ఆర్ ఏం ఏస్ పెన్షనర్స్ అసోసియేషన్ లోకి రమ్మని ఆహ్వానం పలికినారు అల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయీస్ యూనియన్స్ గ్రూప్ సి అండ్ పి4 నాయకులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ. ఏ.వి.ఏస్.ఎన్ సాయిరాం కూడా దుశ్శాలువాతో సత్కరించి శేషజీవితం సుఖసంతోషాలతో జీవించాలని అభిలషించారు.

# దోమనగొంది గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెన్నమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు..



**కృత్తివెన్ను,జూన్ 29 (వార్తాప్రభ) :** మండలంలోని గరిశ పూడి పంచాయ తీలో గల దోమనుకుంది గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెన్నమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు అత్యంత వైభవోపే తంగా నిర్వహిస్తున్నారు . మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించబడే ఈ జాతర మహోత్సవాలు ఈ సంవత్సరం జూన్ నెల 26వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయి. ఆదివారం నాడు అమ్మవారికి మొక్కుబడులు చెల్లించే పూజా కార్యక్రమంతో పెన్నమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ముగుస్తాయని కమిటీ నిర్వాహకులు తెలిపారు. జాతర మహోత్సవంలో భాగంగా తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ వాటాల మంగమ్మ తనయుడు సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు వాటాల నాగర్జున నాగలక్ష్మి దంపతులు శనివారం నాడు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు కుంకుమలతో పాటు వస్త్రాలు సమర్పించారు. ఈ కమిటీ నిర్వాహకులు కార్యక్రమంలోగ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డి.శ్రీనివాస్ మృతితో ఒక హితైషిని కోల్పోయా - ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్

**అవనిగడ్డ,జూన్ 29 (వార్తాప్రభ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు డి.శ్రీనివాస్ మృతి తననెంతో బాధించిందని అవనిగడ్డ ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శ్రీనివాస్ ఆత్మీయతతో రాజకీయాలలో తనకు వెన్నుదన్నుగా నిలిచారని గుర్తుచేసుకున్నారు.కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రిగా జిల్లా అభివృద్ధికి కృషి చేశారన్నారు.శ్రీనివాస్ మరణంతో ఒక హితైషిని కోల్పోయానని చెప్పారు.శ్రీనివాస్ మృతికి సంతాపం వ్యక్తం చేసిన మండలి బుద్ధప్రసాద్ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# లోక్ అదాలత్ లో 57 కేసులు పరిష్కారం-జడ్జి శివ పార్వతి



**మైలవరం,జూన్ 29 (వార్తాప్రభ) :** జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ పిలుపుమేరకు మైలవరం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కోర్టు పరిధిలో నిర్వహించిన లోక్ అదాలత్ లో 57 కేసులు పరిష్కారం అయ్యాయ ని సంస్థ చైర్మన్, మైలవరం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)ఎం.శివ పార్వతి తెలిపారు.రాజీ పడటానికి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్, మనోవర్తి, బ్యాంక్ కేసులు రాజీ చేసుకుని సమయం డబ్బు ఆదా చేసుకున్న కక్షిదారులకు అభినంద నలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్ష , కార్యదర్శులు ఏడి ప్రసాద్, కిషోర్ సీనియర్ న్యాయవాదులు ,మైలవరం సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కవిపురం సొసైటీలో నూరు శాతం వసూళ్లు



**పెడన,జూన్ 29 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పెడన బ్రాంచ్ పరిధిలోని కవిపురం సొసైటీలో నూటికి నూరు శాతం వసూళ్లు జరిగాయి. ఈ సొసై టీలో దాదాపు నాలుగు కోట్ల రూపాయల వరకు రుణాలు ఇచ్చారు. ఈ రుణాలకు సంబంధించి వాయిదాలను రైతుల నుంచి 100 శాతం వసూలు చేసినట్లు కార్యదర్శి జన్యావుల కృష్ణ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ సొసైటీ సిబ్బందిని అభినందించారు. సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు ఇందుకు సహకరించిన సొసైటీ సిబ్బందికి సీఈవో కృతజ్ఞతలు తెలిపారు

# యధా రాజా తథా ప్రజా ఇది గిన్నిస్ రికార్డు వంటిదే

**విస్సన్నపేట,జూన్ 29 (వార్తాప్రభ) :** దేశ చరిత్రలోనే తొలిసారిగా ప్రజల వద్దకు వెళ్లి పింఛన్లు అందించే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి అడుగు వేయనున్న విషయం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గా సర్వత్ర అభివర్ణిస్తున్నారు.స్థానిక మండలంలో కూటమి పార్టీల నాయకులు కూడా ఒకటవ తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో యధా రాజా తథా ప్రజా అన్న చందంగా ప్రజల వద్దకు వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులతో పాల్గొనటమే కాక ఒకటవ తేదీన ప్రాతః కాల వేళలలో అపార రాజకీయ అనుభవం మరియు విజనరీ ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కే పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు ఆదేశాలతో తొలుత పాలాభిషేకం చేయనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతోంది.

# పంతం సందీప్ పుట్టినరోజు పురస్కరించుకొని రక్తదానం సేవాకార్యక్రమాలు





**కాకినాడ రూరల్,జూన్ 29 (వార్తాప్రభ) :** యువత రక్తదానం చేయడం అభినందనీయం అని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు.ఆయన తనయుడు యువ నాయకుడు పంతం సందీప్ పుట్టినరోజు జూన్ 30వ తేదీ పురస్కరించుకొని సందీప్ యువ సేన ,ఎన్ డి ఏ నాయకులు,జనసైనికుల సహాయంతో శ్రీ యువసేన బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానమని తమ కుమారుడు సందీప్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం, సేవాకార్యక్రమాలు చేయడం అభినందనీయం అని అన్నారు.అలాగే కాకినాడ నగరంలో జీజీహెచ్ వద్ద భోజనాలు పంపిణీ చేశారు.రూరల్ నియోజకవర్గ పరిధిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కరప గ్రామానికి చెందిన దివ్యాంగుడు దున్నే లక్ష్మణ రావు కి ఎమ్మెల్యే నానాజీ చేతులు మీదుగా ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ అందజేసారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఎన్ డి ఏ నాయకులు,జన సైనికులు , అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాఖల సమీక్షలో కాగిత దృష్టికి అనేక సమస్యలు



**పెడన,జూన్ 29 (వార్తాప్రభ) :** మండలంలో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. శాసనసభ్యునిగా గెలిచిన తర్వాత కాగిత కృష్ణ ప్రసాద్ తొలిసారిగా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. శనివారం సాయంత్రం స్థానిక మార్కెట్ యార్డులో ఈ సమీక్ష జరగగా అనేక సమస్యలు ప్రస్తావనకు వచ్చాయి. ప్రధానంగా గృహ నిర్మాణం ఇరిగేషన్ ఆర్డబ్ల్యూఎస్ శాఖల మీద చర్చ జరిగింది. ఆయా శాఖల అధికారులతో పాటు వివిధ స్థాయిలలో ఉన్న ప్రజా ప్రతినిధులు టీడీపీ జనసేన పార్టీ నాయకులు కూడా పలు సమస్యలను శాసనసభ్యుని దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా రామరాజు ఛానల్ విషయం ప్రస్తావనకు వచ్చింది. ఈ కాలువకు నందమూరు వద్ద డ్రాప్ ఉంది. ఈ డ్రాపు బ్రిటిష్ కాలం నాడు కట్టింది. సాగునీటి సమస్య ప్రధానంగా ప్రతి సీజన్లోనూ వస్తుంది. డ్రాపు ఎగువ దిగువ రైతులు నీటి కోసం ఘర్షణలు పడుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని నందమూరు గ్రామ మాజీ సర్పంచ్ పరసా రాంబాబు శాసనసభ్యునికి విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై ఇరిగేషన్ అధికారి ఇచ్చిన సమాధానానికి రాంబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్ వి కే రోడ్డు అభివృద్ధిలో జరుగుతున్న జాప్యానికి కూడా మండల తెలుగు యువత అధ్యక్షుడు కట్టా సతీష్ నిరసన వ్యక్తం చేశారు.టెండర్లు పిలిచి నాలుగు సంవత్సరాలు అవుతున్నా అడుగు కూడా ముందుగా పడలేదని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగానికి సంబంధించి మండలానికి 15. 57 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని ఆ శాఖ ఏఈ తెలిపారు.పనులు ప్రారంభం కావలసి ఉందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జెడ్పిటిసి అర్జా వెంకట్ నగేష్ మండల టిడిపి అధ్యక్షుడు శలపాటి వీర ప్రసాద్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుడి సేవ రామారావు టిడిపి జిల్లా కార్యదర్శి ఉమ్మడిశెట్టి శ్రీరామమూర్తి మండల ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పంచకర్ల సురేష్ మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఉచా వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి



**కాకినాడ,జూన్ 29 (వార్తాప్రభ) :** సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాకినాడ అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 106వ గవర్నర్ శ్రీనివాసరావు అన్నారు.శ్రీనివాసర రావు పాత్రికేయులతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ ఈ కాలంలో వచ్చే డయేరియా,మలేరియా, చికెన్ గున్యా,వైరల్ ఫీవర్ నుండి బారిన పడకుండా జాగ్రత్త పడాలన్నారు.ఈ వ్యాధుల అందరూ అవగాహన పెంచుకోవాలని, ప్రతి ఒక్కరూ శుభ్రమైన కాచి వడపోచిన నీటిని తాగాలన్నారు. వీలైనంత మట్టుకు ప్రతి ఒక్కరు వేడి వేడి ఆహారాన్ని తీసుకోవాలని,పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అలాగే ఆరోగ్య సిబ్బంది సూచన మేరకు నడుచుకోవాలని శ్రీనివాసరావు కోరారు.

# అడ్డగోలు బదిలీలపై విచారణ జరపాలి

● నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**విజయవాడ, జూన్ 29 (వార్తాప్రభ) :** ఎన్నికల కొడ్ కు మునుపు జరిగిన ఉపాధ్యాయ అక్రమ బదిలీలపై విచారణ జరపాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ,అధ్యక్ష కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాస రావులు ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రెండు ప్రధాన ఉపాధ్యాయ సంఘాల నాయకులు అక్రమ బదిలీల దందాలో కోట్ల రూపాయలు ఉపాధ్యాయుల నుంచి దోచుకున్నారని ఆరోపణలు బహిరంగంగా ఉపాధ్యాయులు చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా పై స్థాయిలో పలువురు ఉన్నతాధికారులు భాగస్వామ్యం వహించినట్లు ఆరోపణలు ఉన్నాయని చెబుతూ ఈ ఉపాధ్యాయ అడ్డగోలు బదిలీల నందు పాత్రదారులైన అధికారులపై, రెండు సంఘాల నాయకుల పాత్ర పై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాధితులైన ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. అవినీతికి పాల్పడుతున్న ఆ రెండు సంఘాల రికగ్నిషన్ ను రద్దు చేయాలని విన్నవించారు.




ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డా.గుమ్మళ్ల సృజన ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం విజయవాడలోని కలెక్టర్ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమె కు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.


-జి.కొండూరు,జూన్ 29 (వార్తాప్రభ) :


# లయన్స్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ కుమార్



**హనుమాన్ జంక్షన్, జూన్ 29 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ 2024-2025 నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం శుక్రవారం రాత్రి హనుమాన్ జంక్షన్ లయన్స్ కళ్యాణ మంటపం లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పారిశ్రామిక వేత్త , పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పుట్టగుంట సతీష్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పుట్టగుంట సతీష్ కుమార్ ని లయన్స్ సభ్యులు ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా కళ్ళేపల్లి నారాయణరావు ,సెక్రటరీగా తమిరి రమేష్ , ట్రెజరర్ గా, తూములూరి సాంబశివరావు తో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు .ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా గవర్నర్ జె ఎన్ శంకర్ గుప్త , చెన్నారెడ్డి శ్రీనివాస రెడ్డి , అర్ వేంకటేశ్వర రెడ్డి, ఎస్ ఎన్ వి సుబ్బారావు, ఎన్ వేంకటేశ్వరరావు, ఏ శ్రీనివాస ఫణీంద్ర, వీరమాచినేని సత్య ప్రసాద్ , తాడి రంగారావు, నందూరి సత్య వేంకటేశ్వర శర్మ , చలసాని వేంకటేశ్వరరావు , అక్కినేని రాఘవేంద్రరావు , మేడికొండ బుచ్చి బాపయ్య , మారుబోయిన కోటేశ్వరరావు , వీరమాచినేని నాగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్, సెక్రటరీలుగా బాధ్యతలు స్వీకరించిన కళ్ళేపల్లి నారాయణ రావు ను, తమిరి రమేష్ దంపతులను ఘనంగా సన్మానించారు.

# మీ భార్యతో గొడవ వచ్చినప్పుడు ఇలా సాల్వ్ చేసుకోండి..



వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు

దాంపత్యంలో గొడవలు రావడం కామన్. అయితే, అవి పెరిగి తగదాల్లా మారకూడదు. అలాంటి వాటిని ఎలా సాల్వ్ చేసుకోవచ్చో తెలుసుకోండి.ప్రేమించి పెళ్ళి చేసుకున్నా, పెద్దలు కుదిర్చిన వివాహమైనా వారిద్దరి మధ్య సయోధ్య కుదరడానికి కాస్తా టైమ్ పడుతుంది. కారణం.. ఒకరి ఆలోచనలు, ఒకరి భావాలు మరొకరికి నచ్చవు. ఒకే చోట ఇలా భిన్నమైన వ్యక్తిత్వాలు ఉన్నవారు కలిసి ఉండాలంటే ఇద్దరు ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి టైమ్ పడుతుంది. అలాంటప్పుడు చిన్న చిన్న తగదాలు రావడం కామన్. వాటిని పెరగకుండా తగ్గించుకోవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వండి. అవేంటంటే..

**మాట్లాడడం..** చాలా మంది భార్యలు తమకి సంబంధించిన విషయాలన్నీ భర్తలకి తెలియాలని కోరుకుంటారు. అలాంటప్పుడు మీరు వారి మాటల్ని పక్కనపెట్టడం, పట్టించుకోకపోవడం చేయొద్దు. దీని వల్ల సమస్యలొస్తాయి. ఏం చెబుతున్నారో స్పష్టంగా విని వారితో ఇంటరాక్ట్ అవ్వండి. లేకపోతే వారి మనసులోనే అలా బాధపడిపోతుంటారు.


**అర్థమయ్యే విధంగా..** ఏదైనా విషయంలో మీరు బాధపడుతుంటే ఆ బాధని తనకి అర్థమయ్యే విధంగా చెప్పండి. చెప్పే సమయంలో నేను ఆలోచిస్తుంది తప్పే కావొచ్చు. కానీ, ఇలా అనుకుంటున్నా అని చెప్పండి. దీంతో వారి అభిప్రాయాన్ని కూడా మీరు తెలుసుకోవచ్చు.

**నేరుగా..** కొంతమంది ఏదైనా గొడవ జరిగినప్పుడు ఏమైనా చెప్పాలనుకున్న విషయాలు నేరుగా చెప్పకుండా మెసేజెస్ ద్వారా చెబుతారు. అలా చేయకండి. దీని వల్ల ఇంకా అపార్థాలు వస్తాయి. కాబట్టి, నేరుగా కాల్ చేసి మాట్లాడడం, డైరెక్టుగానే కలిసి మాట్లాడడం చేయండి.

**పాజిటీవ్స్..** ప్రతిసారి మీ భార్యలో తప్పులే కాదండి.. పాజిటీవ్స్ కూడా ఉంటాయి. వాటి గురించి ఆలోచించండి. ఇలా ఇద్దరిలోని పాజిటీవ్స్ గురించి ఆలోచించి వాటి గురించి దగ్గరైతే ఇద్దరి మధ్య చాలా వరకూ దూరం పెరగదు.

# తలనొప్పిగా ఉందా.. ఈ టీ తాగండి..





తలనొప్పి.. ప్రతిరోజూ ఈ తలనొప్పితో చాలా మంది ఇబ్బంది పడతారు. దీనికి ఎలా చెక్ పెట్టాలో తెలుసుకోండి. తలనొప్పిగా ఉంది అనే మాట మనం చాలా కామన్‌గా వింటాం. ఈ సమస్య రాగానే కొంతమంది తగ్గాలని ట్యాబ్లెట్స్ వేసుకుంటారు. అయితే, అలా కాకుండా తలనొప్పిని సహజంగానే తగ్గించేందుకు కొన్ని టిప్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకుని తలనొప్పిని దూరం చేసుకోండి.

**కారణాలు..** నిజానికీ తలనొప్పి రావడానికి చాలా కారణాలు ఉంటాయి. ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి, సరిలేని ఆహారం, ఎక్కువగా ఆల్కహాల్ తీసుకోవడం, కళ్ళు అదే పనిగా చూడడం, హైబీపీ, మైగ్రేన్స్, సైనస్, జలుబు, ధూమపానం, కాలుష్యం.. ఇవన్నీ కూడా తలనొప్పికి కారణాలే. అయితే, ఈ తలనొప్పిని తగ్గించేందుకు కొన్ని సహజ మార్గాలున్నాయి. అవేంటో తెలుసుకోండి.

**నీరు తాగడం..** డీహైడ్రేషన్ వల్ల కూడా తలనొప్పిగా ఉంటుంది. కాబట్టి, ఆ సమస్యని తగ్గించేందుకు నీటిని తాగండి. వీటితతో పాటు హెర్బల్ డ్రింక్స్ తాగొచ్చు. అల్లం టీ, లెమన్ టీల వంటివి రక్తనాళాల వాపుని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. వికారాన్ని తగ్గిస్తాయి.

**నమలొద్దు..** కొంతమంది చూయింగ్ గమ్‌ని అదేపనిగా నములుతుంటారు. దీని వల్ల దవడ ప్రాంతం, బుగ్గల లోపలం భాగంలో నొప్పి ఉంటుంది. దీంతో తలనొప్పి తగ్గుతుంది. మెత్తని ఆహారాలు తినడం వల్ల తలనొప్పి తగ్గుతుంది.

**మసాజ్..** మనం జుట్టుని టైట్‌గా జడవేసిన తలనొప్పి వస్తుంది. కాబట్టి, జడని లూజ్‌గా వేసుకుని తలపై మెల్లిగా మసాజ్ చేయండి. దీని వల్ల చాలా వరకూ రిలాక్స్ అవుతారు. తలనొప్పి తగ్గుతుంది. నుదురు, మెడపై మెల్లిగా మసాజ్ చేస్తే ఒత్తిడితో వచ్చే టెన్షన్ తలనొప్పి తగ్గుతుంది. ఎసెన్షియల్ ఆయిల్‌తో కనుబొమ్మలు, నుదుటిపై మసాజ్ చేస్తే రక్త ప్రసరణ పెరుగుతుంది. పుదీనా, తులసి, లావెండర్ నూనెలు కూడా వీటికి హెల్ప్ చేస్తాయి.

**రెస్ట్ తీసుకోవడం..** తలనొప్పిగా ఉన్నప్పుడు కాసేపు ఈ పని చేయకుండా రెస్ట్ తీసుకోండి. వీలైతే ఓ చీకటి గదిలో 1, 2 గంటలు పడుకోవడం, మొబైల్స్, గ్యాడ్జెట్స్ వాడకాన్ని తగ్గించడం, రెస్ట్ తీసుకోవడం వల్ల తలనొప్పి తగ్గుతుంది.

**కోల్డ్ ప్యాక్..** కొన్ని సార్లు అధిక వేడి కారణంగా కూడా తలనొప్పి పెరుగుతుంది. కాబట్టి, నుదుటిపై కోల్డ్ ప్యాక్‌ని అప్లై చేయండి. ఐస్ ప్యాక్స్‌ని మెత్తని గుడ్డలో పెట్టి నుదుటిపై అప్లై చేయండి. 15 నిమిషాల వరకూ ఇలానే చేస్తే తలనొప్పి తగ్గుతుంది. దీని వల్ల తలతిరగడం, మాట్లాడడంలో ఇబ్బంది, వంటి లక్షణాలు కూడా తగ్గుతాయి.

# మహా నగరాలకు దీటుగా.. అత్యాధునికంగా నీజెన్ డయాగ్నోస్టిక్స్

● రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా, ప్రపంచ స్థాయి వ్యాధి నిర్ధారణ వ్యవస్థ ● ఏపీలో మొట్టమొదటి ఆధునిక రిఫరల్ ల్యాబ్ ● రోజుల తరబడి వేచిచూసే పరిస్థితి లేకుండా 24 గంటల్లోనే టెస్ట్ రిపోర్టులు ● స్పెషాలిటీ ల్యాబ్స్, జినోమిక్స్ ద్వారా కచ్చితంగా, సమగ్రంగా వ్యాధి నిర్ధారణ ● ఈ నెల 30న నీజెన్ డయాగ్నోస్టిక్స్ ప్రారంభోత్సవం




**విజయవాడ,జూన్ 29 (వార్తాప్రభ) :** మహా నగరాలకు దీటుగా, అత్యున్నత శ్రేణి డయాగ్నోస్టిక్ సేవలు అందించేందుకు నీజెన్ డయాగ్నోస్టిక్స్ రూపుదిద్దుకుంది. రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా, ప్రపంచ స్థాయి వ్యాధి నిర్ధారణ వ్యవస్థగా నీజెన్ సేవలందించనుంది. ఏపీలో మొట్టమొదటి అత్యాధునిక రిఫరల్ ల్యాబ్ నీజెన్ ప్రత్యేకతల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు. నీజెన్ లోని డయాగ్నోస్టిక్స్ స్పెషలిటీ ల్యాబ్స్, జినోమిక్స్.. రాష్ట్ర వైద్య రంగంలో నూతన అధ్యాయాన్ని ఆవిష్కరించనున్నాయి. ఈ నెల 30వ తేదీ ఆదివారం ప్రకాశం రోడ్డులో నీజెన్ డయాగ్నోస్టిక్స్ ప్రారంభోత్సవం జరుగుతుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ ప్రకాష్ తెలియజేశారు. స్థానిక గ్రాండ్ విజయవాడ హోటల్లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో, నీజెన్ డయాగ్నోస్టిక్స్ విశిష్టతలను ఆయన వివరించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల ఫలితాల కోసం రోజుల తరబడి వేచిచూడాల్సిన అవసరం లేకుండా, మహా నగరాల్లోని డయాగ్నోస్టిక్ కేంద్రాలకు దీటుగా అత్యాధునిక సాధనా సంపత్తి, నిష్ణాతులైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, క్లినికల్ బృందాలతో నీజెన్ ను తీర్చిదిద్దామని చెప్పారు. నమూనాలు తీసుకున్న 24 గంటల వ్యవధిలోనే అన్ని రకాల టెస్టు రిపోర్టులను అందజేస్తామని, దీని ద్వారా అత్యవసర స్థితిలో ఉన్న పేషెంట్లకు త్వరితగతిన చికిత్సలు అందించేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. అన్ని రకాల పరీక్షా ఫలితాలను నిర్దిష్ట కాల వ్యవధిలోగా పూర్తి కచ్చితత్వంతో అందిస్తామని చెప్పారు. నీజెన్ లోని జినోమిక్స్ విభాగం ద్వారా, జన్యు సంబంధిత విశ్లేషణలు జరిపి భవిష్యత్తులో ఎదురయ్యే ఆరోగ్య సమ–స్యలను ఇప్పుడే తెలుసుకోవచ్చని వెల్లడించారు. జినోమిక్స్ పరీక్షల ద్వారా పేషెంటుకు అనుకూలమైన ఔషధాలను మాత్రమే సూచించే అవకాశం వైద్యులకు లభిస్తుందని, తద్వారా ఔషధాల దుష్ప్రభావాలకు లోనవ్వకుండా పేషెంట్లకు రక్షణ లభిస్తుందని వివరించారు. అన్ని పరీక్షలకు కచ్చితమైన ఫలితాలు, సమగ్ర రోగ నిర్ధారణ సేవలకు చిరునామాగా నీజెన్ నిలుస్తుందని డాక్టర్ రామ్ ప్రకాష్ విశ్వాసం వ్యక్తం చేశారు. నీజెన్ డయాగ్నోస్టిక్స్ నందు.. జెనెటిక్స్, జినోమిక్స్, ఫార్మాకోజినోమిక్స్, మైక్రో బయాలజీ, మాలిక్యులర్ బయాలజీ, రేడియాలజీ, బయో కెమిస్ట్రీ, పాథాలజీ, హెమటాలజీ ఫ్లోసైటోమెట్రీ, ఇమ్యూనాలజీ, యాంటీ నేటల్, ప్రీ నేటల్, న్యూబోర్న్ స్క్రీన్ తదితర రెండు వేల రకాలకు పైగా పరీక్షలు అందిబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ ఆదివారం ఉదయం 9 గంటలకు నీజెన్ ప్రారంభోత్సవం జరుగుతుందని.. పవర్ మెక్ ప్రాజెక్ట్ సీఎండీ సజ్జా కిషోర్ బాబు, రెయిన్ బో హాస్పిటల్స్ సీఎండీ రమేష్ కంచర్ల నీజెన్ డయాగ్నోస్టిక్స్ ను లాంఛనంగా ప్రారంభిస్తారని డాక్టర్ రామ్ ప్రకాష్ ప్రకటించారు. ఈ సమావేశంలో వ్యాధి నిర్ధారణ సాధనా సంపత్తిని అందించే పలు అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు పాల్గొని, అత్యున్నత శ్రేణి డయాగ్నోస్టిక్ సేవలను ప్రజలందరికీ అందుబాటులో తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు వచ్చిన నీజెన్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.

# గుడివాడ నియోజకవర్గంలోని 28వేలమంది లబ్ధిదారుల ముంగిట్లోనే పెన్షన్ నగదు పంపిణీ: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,జూన్ 29 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణంలోని తన కార్యాలయంలో మున్సిపల్ మరియు మండల పరిషత్ అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో పెన్షన్ల పంపిణీపై అధికారులు తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగానే సచివాలయ కార్యదర్శులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లే పెన్షన్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వివరించారు. గుడివాడలో వెసులుబాటు ఉండటంతో ఒక్క ఉద్యోగి 35 మంది లబ్ధిదారులకు పెన్షన్ నగదు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ సుబ్రహ్మణ్యం తెలియచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో లబ్ధిదారులు ఎక్కువ ఉండడంతో ఒక్కో సచివాలయ కార్యదర్శి 50 మందికి పెన్షన్ నగదు పంపిణీ చేసేలా ఏర్పాటులో చేశామని మండల పరిషత్ అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. గుడివాడ పట్టణ పరిధిలో 11వేల 102మంది.. రూరల్ మండలంలో 5వేల 435 మంది.. నందివాడ మండలంలో 5వేల 125 మంది.. గుడ్లవల్లేరు మండలంలో 7వేల226 మంది పెన్షన్ లబ్ధిదారులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న వల్ల అవగాహన లేమితో లబ్ధిదారులు.. సచివాలయాలకు వెళ్లి ఇబ్బందులను కొని తెచ్చుకోవద్దని ఎమ్మెల్యే రాము హితవు పలికారు. గుడివాడ నియోజకవర్గం పరిధిలోని 28వేల, 888మంది లబ్ధిదారుల గుమ్మం వద్దకే పెన్షన్ నగదును అందించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఇంటింటికి పెన్షన్ నగదు పంపిణీ కార్యక్రమంలో వ్యక్తిగతంగా తాను స్వయంగా పాల్గొంటానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 7వేలు పెన్షన్ నగదు పంపిణీ చేస్తున్న సీఎం చంద్రబాబు నిబద్ధతగల నాయకుడని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము కొనియాడారు. సమావేశంలో గుడివాడ ఎండిఓ జ్యోతి, నందివాడ మరియు గుడ్లవల్లేరు ఇంచార్జ్ ఎండిఓ నాగేశ్వరరావు పలురు అధికారులు పాల్గొన్నారు.

# రాబోవు ఐదేళ్లలో కొత్త గుడివాడను రూపొందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,జూన్ 29 (వార్తాప్రభ) :** స్థానిక ఏలూరు రోడ్డులోనీ ప్రధాన డ్రైవ్ లో జరుగుతున్న డీ సిల్ట్ తొలగింపు పనులు శనివారం ఎమ్మెల్యే రాము పరిశీలించారు. తమ స్వార్థం కోసం కొందరు వ్యాపారులు.. మున్సిపల్ డ్రెన్ ను పూర్తిగా పూడ్చి వేసేలా నిర్మాణాలు చేయడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసారు. మరోసారి ఇలాగే చేస్తే.. సదరు వ్యాపారులకు జరిమానా విధించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా.. సిల్ట్ తొలగించాలని అధికారులకు చెప్పిన ఎమ్మెల్యే. ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ సమస్యను పరిష్కరించడానికి అధికార యంత్రాంగం.. తాము ఇంత కష్టపడుతుంటే.. ఒకరిద్దరు వ్యక్తుల స్వార్థానికి సమస్య యధా స్థితికి రావడం బాధాకరం. డి సిల్ట్ ప్రక్రియ పూర్తయితే.. వర్షాలు కురిసిన రోడ్లపై నీరు నిలిచే పరిస్థితి ఉండదు. వ్యాపారులు కూడా అవగాహన కలిగి ఉంటూ.. డ్రైన్లలో చెత్త వెయ్యవద్దు. పట్టణంలోని అన్ని ప్రధాన డ్రైన్లలో సిల్ట్ తొలగింపు ప్రక్రియ వేగవంతంగా జరుగుతుంది. ప్రజల సహకారం ఉంటే.. మేము చేసే కృషితో మరింత సత్ఫలితాలు వస్తాయి. మన గుడివాడను బాగు చేసుకోవడంలో.. ప్రతి ఒక్కరూ భాగస్వామ్యలు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పలువురు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే వార్షిక సంవత్సరానికల్లా.. గుడివాడ ప్రజలకు ట్యాంకర్లతో పని లేకుండా సురక్షిత త్రాగునీరు అందిస్తాం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● పురపాలక సంఘ హెడ్ వాటర్ వర్క్స్ లో పర్యటించిన ఎమ్మెల్యే రాము..
● వాటర్ వర్క్స్ లో సమస్యల పరిష్కారానికి.. గ్రీన్ ఛానల్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే





**గుడివాడ,జూన్ 29 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణం పెద ఎరుకుపాడులోని పురపాలక సంఘ హెడ్ వాటర్ వర్క్స్ లో అధికార యంత్రాంగంతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం పర్యటించారు. ముందుగా వాటర్ వర్క్స్ లోని 11 ఎం.ఎల్.డి. ప్లాంట్, క్లియర్ వాటర్ ఛాంబర్స్, ఫిల్టర్ బెడ్లు, కెమికల్ ల్యాబ్‌లను ఎమ్మెల్యే పరిశీలించారు. పంపు హౌస్ మరియు ఇంజిన్స్ వాటి పనితీరును అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అనంతరం కోటిన్నర నిధులతో నిర్మితమవుతున్న 12ఎం.ఎల్.డి ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణ పనులు.. పాత చెరువుకు గండి పడిన ప్రాంతాన్ని ఎమ్మెల్యే రాము పరిశీలించారు. 12ఎం.ఎల్.డి ప్లాంట్ నిర్మాణ పనులు ఆలస్యం, పాత చెరువు గండి, ఇతర సమస్యలపై గ్రీన్ ఛానల్ ఎండి రాజశేఖర్‌తో ఎమ్మెల్యే రాము ఫోన్లో మాట్లాడారు. పురపాలక శాఖ మంత్రితో తాను వ్యక్తిగతంగా మాట్లాడతానని, ప్రజల నీటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని గుడివాడలోని వాటర్ వర్క్ సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవాలని గ్రీన్ ఛానల్ ఎండికు ఎమ్మెల్యే రాము చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ 2021లో పాత చెరువుకు గండి పడితే.. కనీసం గండిని పూడ్చేందుకు గత ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఎమ్మెల్యే రాము ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత చెరువు గండి పూడ్చి ఉంటే.. కొత్త చెరువుతో కలుపుకొని 90రోజులకు సరిపడా నీటి నిల్వలతో.. ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు వచ్చేది కాదని ఎమ్మెల్యే రాము అన్నారు. గత ప్రభుత్వ చేతకానితనంపై మాట్లాడటం అనవసరమని.. చెరువుకి గండి పూడ్చడంతో పాటు చెరువు చుట్టూ రివిట్ మెంట్ ఏర్పాటు, అలాగే పాత, కొత్త చెరువులపై జంగిల్ క్లియరెన్స్ పనులను ఐదు నెలల్లో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే రాము ప్రకటించారు. గుడివాడ టౌన్ తో పాటుగా టిడ్కో కాలనీ, శివారు కాలనీలకు ట్యాంకర్ల అవసరం లేకుండా మున్సిపల్ ట్యాపుల ద్వారా త్రాగునీరు అందించేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు రూపొందించామని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. సమస్యలను ఒక్కరోజులో పరిష్కరించలేమని, గుడివాడ చుట్టుపక్కల 21 గ్రామాల్లో ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేలా ఫిల్టర్ బెడ్లు ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమవుతుందని నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ఒకే సిస్టం ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే రాము అన్నారు. ఖజానా ఖాళీ అయినప్పటికీ ఉన్న కొద్దిపాటి వనరులతో ముందుకు వెళుతున్నామన్నారు. గుడివాడ ప్రగతి కోసం తాము చేస్తున్న కృషిలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే రాము పర్యటనలో మున్సిపల్ కమిషనర్ జి.బాలసుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మున్సిపల్ ఎం.ఈ. విజయదుర్గ, డి.ఈలు ప్రవీణ్, రాజు, ఏఈ ప్రభాకర్, పలువురు టిడిపి నాయకులు, స్థానిక రైతులు, వాటర్ వర్క్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ సినిమా మరో స్థాయికి.. ప్రభాస్ కల్కిపై రజినీకాంత్, నాగార్జున రివ్యూ




వార్తాప్రభ సినిమా..

నాగ్ అశ్విన్ తెరకెక్కించిన 'కల్కి 2898 ఏడీ'పై సెలబ్రెటీలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం గురించి మెగాస్టార్ చిరంజీవి, రాజమౌళి సహా టాలీవుడ్ సెలబ్రెటీలు ఎంతో మంది పోస్టులు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్ వంటి దిగ్గజ నటులు కీలకపాత్రల్లో నటించిన 'కల్కి 2898 ఏడీ' సినిమాపై ప్రశంసల వర్షం కురుస్తుంది. ఇప్పటికే ఈ చిత్రాన్ని టాలీవుడ్ సహా మిగిలిన పరిశ్రమల ప్రముఖులు చాలా మంది మెచ్చుకున్నారు. సినిమా అద్భుతంగా ఉందంటూ ప్రశంసించారు. తాజాగా సూపర్ స్టార్ రజినీకాంత్ కూడా కల్కి చిత్రాన్ని చూసి తన అభిప్రాయాన్ని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.


**ఇండియన్ సినిమా మరో స్థాయికి..** "కల్కి సినిమా చూశాను.. వావ్! ఇది ఒక గొప్ప సినిమా. ఇండియన్ సినిమాను నాగ్ అశ్విన్ మరోస్థాయికి తీసుకువెళ్లారు. ఇలాంటి సినిమాను తీసినందుకు నా స్నేహితుడు అశ్వినీదత్‌కి శుభాకాంక్షలు. అలానే అమితాబ్ బచ్చన్, ప్రభాస్, కమల్ హాసన్, దీపిక పదుకొణె సహా కల్కి టీమ్ మొత్తానికి అభినందనలు. పార్ట్ 2 కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. గాడ్ బ్లెస్." అంటూ రజినీకాంత్ పోస్ట్ పెట్టారు. ఇక ఈ పోస్ట్‌కి "మాటలు రావడం లేదు సార్.. మీరు ఆశీర్వదించడం అదృష్టం" అంటూ డైరెక్టర్ నాగ్ అశ్విన్ రిప్లై ఇచ్చారు.అలానే కల్కి చిత్రాన్ని చూసి అక్కినేని నాగార్జున కూడా రివ్యూ ఇచ్చారు. "సూపర్ డూపర్ కల్కి 2898 ఏడీ టీమ్‌కి కంగ్రాట్యులేషన్స్. నాగి.. నువ్వు మా అందరినీ మరో లోకానికి, మ–రో టైమ్‌లైన్‌కి తీసుకెళ్లిపోయావ్. ఫిక్షన్‌ను మైథాలజీ, చరిత్రతో ముడిపెట్టి అద్భుతంగా చిత్రాన్ని తీశావు. అమితాబ్ జీ మీరే అసలైన మాస్ హీరో. మిమ్మల్ని స్క్రీన్ పై చూస్తుంటే గూస్‌బంప్స్ వచ్చాయి. కమల్ జీ ఎక్కువ సేపు కనిపించలేదు.. మిమ్మల్ని పార్ట్ 2లో చూసేందుకు ఆగలేకపోతున్నాను. ప్రభాస్ మరోసారి చింపేశాడు. ఓ తల్లి పాత్రలో దీపిక అద్భుతంగా కనిపించింది. మిగిలిన టీమ్ అశ్వినీదత్ గారు, స్వీటీ, స్వప్న అందరికీ శుభాకాంక్షలు. ఇండియన్ సినిమా మరోసారి చేసి చూపించింది." అంటూ నాగ్ పోస్ట్ పెట్టారు.ఇలా టాలీవుడ్ టూ బాలీవుడ్ ప్రముఖులంతా ఈ సినిమాను ప్రశంసిస్తూ పోస్టులు చేస్తున్నారు. అమితాబ్, కమల్, దీపిక, దిశా పటానీ, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం, శోభనలతో పాటు విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్, రాజమౌళి, ఆర్జీవీ, అనుదీప్, ఫరియా ఇలా చాలా మంది స్టార్లు ఈ చిత్రంలో నటించారు. ఇక స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్.. ప్రభాస్ రోబో కారు బుజ్జికి డబ్బింగ్ ఇచ్చింది. సినిమా మొత్తం ఒక ఎత్తు అయితే క్లైమాక్స్ 30 నిమిషాలు మరో లెవల్లో ఉండటంతో ఆడియన్స్ ఫిదా అయిపోయారు.

# 'కల్కి' ఆల్‌టైమ్ రికార్డ్.. కలెక్షన్స్‌లో సంచలనం!

యంగ్ రెబల్‌స్టార్, డార్లింగ్ ప్రభాస్ 'కల్కి' సినిమా సంచలనం సృష్టిస్తోంది. పురాణాలకు సైన్స్‌ను ముడిపెట్టి దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కించిన ఈ చిత్రం విమర్శకుల నుంచి ప్రశంసలు అందుకోవడమేకాదు.. చూసినవారంతా నాగ్ దర్శకత్వ ప్రతిభకు ఫిదా అవుతున్నారు. నటీనటుల నటన.. ముఖ్యంగా ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనే నటనకు ప్రేక్షకులంతా తన్మయత్వం చెందుతున్నారు. విడుదలకు ముందే ఎన్నో రికార్డులను సొంతం చేసుకున్న కల్కి విడుదల తర్వాత కూడా తన హవాను కొనసాగిస్తోంది. ఉత్తర అమెరికాలో ఆల్ టైమ్ రికార్డును నెలకొల్పింది. హాలీవుడ్ ప్రేక్షకుల నుంచి ఆదరణ నాగ్ అశ్విన్ ఈ సినిమాను హాలీవుడ్ రేంజ్‌లో రూపొందించారు. దీంతో అక్కడి ప్రేక్షకులను కూడా బాగా ఆకట్టుకుంటోంది. ఉత్తర అమెరికాలో ప్రీ సేల్ బుకింగ్ లోనే పలు రికార్డులను బద్దలు కొట్టిన 'కల్కి' విడుదలై తర్వాత అన్నింటినీ దాటేసి మొదటి స్థానంలో నిలబడింది. ప్రీమియర్స్ కలెక్షన్స్‌లోనే 3.8 మిలియన్ డాలర్లతో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా నిలిచింది. ప్రీమియర్స్‌లోనే 'ఆర్ఆర్ఆర్' కలెక్షన్స్ దాటడం విశేషం. 'కల్కి' తర్వాత స్థానాల్లో 'ఆర్ఆర్ఆర్' (3.46మిలియన్లు), 'సలార్' (2.6మిలియన్లు), 'బాహుబలి2' (2.45మిలియన్లు)నిలిచాయి. మొదటిరోజే 5 మిలియన్ డాలర్లు ప్రీమియర్స్, మొదటిరోజు కలెక్షన్స్ కలిపి అమెరికాలో 5 మిలియన్ డాలర్లు వసూలయ్యాయి. అమెరికాలో ఎక్కువ కలెక్షన్లు సాధించిన తెలుగు సినిమాల్లో 'కల్కి' ఒక్క రోజులోనే 5వ స్థానాన్ని కైవసం చేసుకుంది. నాలుగైదు రోజులు గడిచేసరికి టాప్ స్థానంలో నిలబడొచ్చని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అత్యంత వేగంగా 5 మిలియన్ డాలర్లు వసూలు చేసిన సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఈ కలెక్షన్లు ఇలాగే కొనసాగితే అద్భుతమైన రికార్డులను ఈ సినిమా సొంతం చేసుకుంటుందని ట్రేడ్ పండితులు అభిప్రాయపడుతున్నారు. మొదటి మూడురోజుల్లో మరిన్ని కలెక్షన్లు 'కల్కి' కొల్లగొట్టే అవకాశం ఉందంటున్నారు.

# 'బచ్చల మల్లి'గా అల్లరి నరేశ్ ఫస్ట్ లుక్

● పక్కా మాస్ రోల్ లో అలరించేందుకు వస్తున్న నరేశ్ ● పోస్టర్ రిలీజ్ చేసిన మూవీ మేకర్స్
● ఈ నెల 30న టీజర్ గ్లింప్స్ విడుదల




అల్లరి నరేశ్ హీరోగా నిజ జీవిత సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న సినిమా 'బచ్చల మల్లి'.. ఈ సినిమాకు సంబంధించి హీరో ఫస్ట్ లుక్ పోస్టర్ ను మేకర్స్ విడుదల చేయగా మంచి స్పందన వచ్చింది. నరేశ్ బర్త్ డే సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ లో నరేశ్ నాటు లుక్ లో అదరగొట్టాడు. ఈ నెల 30న టీజర్ గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమాకు సుబ్బు మంగదెవ్వి దర్శకత్వ బాధ్యతలు చూస్తున్నారు. కాగా, ఈ ఏడాదిలో అల్లరి నరేశ్ నటించిన రెండు సినిమాలు ఇప్పటికే విడుదలయ్యాయి. హీరో నాగార్జున సినిమా 'నా సామిరంగ' లో అల్లరి నరేశ్ కీలక పాత్ర పోషించారు. ఇందులో ఆయన నటనకు మంచి మార్కులే వచ్చాయి. ఇక దీని తర్వాత 'ఆ ఒక్కటీ అడక్కు' అంటూ నరేశ్ హీరోగా వచ్చిన సినిమా పర్వాలేదనిపించింది. ఈ సినిమాల తర్వాత పక్కా మాస్ రోల్ తో సుబ్బు మంగదెవ్వి దర్శకత్వంలో వస్తున్న బచ్చల మల్లి సినిమాపై నరేశ్ అభిమానుల అంచనాలు పెరుగుతున్నాయి.

# జాతీయ మెగా లోక్ అదాలత్ లో 104 కేసుల పరిష్కారం



**గుడివాడ,జూన్ 29 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాసంస్థ వారి ఉత్తర్వుల ప్రకారం ఈనెల 29వ తేదీన గుడివాడ కోర్టు నందు జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మొత్తం నాలుగు బెంచ్‌లను ఏర్పాటుచేసి 104 కేసులను పరిష్కరించడం జరిగినది. ఇందులో సివిల్ కేసులు –17 –1,20,00,000/– 2. క్రిమినిల్ కేసులు –82 –53,05.096/– 3. ప్రీ లిటిగేషన్ కేసులు –5 –95,000/– లు మొత్తం కేసులు 104.. అలాగే మొత్తం రూపాయలు 1,74,00,096/– లు ఇంతటి ఘన విజయాన్ని సాధించిన కిక్షదారులకు, న్యాయ–ంవాదులకు, పోలీసు సిబ్బంది, బ్యాంకు అధికారులకు, ఇన్సురెన్సు కంపెనీ మేనేజర్లకు ప్రతి ఒక్కరికి 9వ అదనపు జిల్లా న్యాయమూర్తి, మచిలీపట్నం మరియు ఇంచార్జి 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి చైర్మన్, మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్ ఎస్. సుజాత ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసారు.

# అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో జాతీయ గణాంక దినోత్సవం వేడుకలు



**గుడివాడ,జూన్ 29 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో శనివారం జాతీయ గణాంక వేడుకలను పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ మాట్లాడుతూ డేటా ఆధారిత నిర్ణయం తీసుకోవడం అనేది విద్య ప్రక్రియ మెరుగుదల దిశగా నిర్ణయాలకు మార్గనిర్దేశం చేసేందుకు మరియు విశ్లేసించుటకు ఉపయోగపడుతుందని తెలియజేసారు. తదనంతరం కళాశాల గణాంక అధ్యాపకురాలు పి. శ్రీదేవి కళాశాలలో గణాంక శాస్త్రం యొక్క గోప్పధనాన్ని గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమములో కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శివనాద్, చీఫ్ లైబ్రేరియన్ బి.ఎస్.ఎస్. పద్మజ, మరియు అధ్యాపకులు, విద్యార్ధినీ, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నీరు చెట్టు పథకం పాత రావాలిసిన నిధులు ఇప్పించవలసిందిగా కోరుచు తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర నీటి సమైక్య అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, మాజీ తూర్పు కృష్ణా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి), కె. నరేంద్ర తదితరులు వినతి పత్రం అందజేసినారు.

–గుడివాడ,జూన్ 29 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188